



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 | సంచిక : 41 | పేజీలు : 8+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | శనివారం 18 అక్టోబర్ 2025

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda




## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలవాలి..
# అభివృద్ధి జరగాలి

- నువ్వు గెలవాలి..అభివృద్ధి జరగాలి
- అన్ని వర్గాలనూ కలుపుకోని పోవాలె
- నవీన్ యాదవ్ కు ఎంపీ అసద్ మద్దతు
- ఆలింగనం చేసుకొని ఆల్ ది బెస్ట్
- అట్టహాసంగా నవీన్ యాదవ్ నామినేషన్
- హాజరైన మంత్రులు వివేక్, పొన్నం,మేయర్

**హైదరాబాద్ పెన్ పవర్:** పదేండ్ల పాటు రాష్ట్ర పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందని ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ అన్నారు. కాంగ్రెస్ జూబ్లీహిల్స్ అభ్యర్థి నవీన్ యాదవ్ నామినేషన్ వేశారు. ఈ సందర్భంగా షేక్ పేట తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎంపీ అసదుద్దీన్ నవీన్ యాదవ్ ను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నువ్వు గెలవాలని అన్నారు. అన్ని వర్గాలను కలుపుకొని పోవాలంటూ సూచించారు. నామినేషన్ సందర్భంగా నవీన్ యాదవ్ భారీ ర్యాలీ నిర్వహించారు. నామినేషన్ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. ప్రజల దృష్టిని మళ్లించేందుకే బీఆర్ఎస్ ఓట్ చోరీ అంశాన్ని ముందరేసుకుందన్నారు. పదేండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్, బీజేపీ ప్రజలకు ఏం చేశాయో చెప్పాలని డిమాండ్

వివరాలు 2లో..



# బీసీ రిజర్వేషన్లపై అన్ని వేళ్లూ బీజేపీ వైపే.!

- రాజ్ భవన్ ముందు బైఠాయించిన సీపీఎం
- అఖిల పక్షాన్ని తీసుకెళ్లాలంటున్న డిప్యూటీ సీఎం
- రామచందర్‌రావు ముందుకు రావాలన్న భట్టి విక్రమార్క
- బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీ పైనా ఒత్తిడి తేస్తామన్న కృష్ణయ్య
- బీజేపీ బంద్ లో పాల్గొంటోందంటే బిల్ పాస్ చేసినట్టు భావించాలా: జాగృతి అధ్యక్షురాలు కవిత

**హైదరాబాద్ పెన్ పవర్:** బీసీ రిజర్వేషన్లపై అన్ని పార్టీలు, బీసీ సంఘాలు బీజేపీనే టార్గెట్ చేస్తున్నాయి. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ తలుచుకుంటే 42% రిజర్వేషన్లు సాధ్యమేనని, కావాలనే గవర్నర్ వద్ద ఆర్డినెన్స్ ఆపాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ లో చేర్చి రిజర్వేషన్లను పెంచడం కూడా సాధ్యమేనని అంటున్నారు. బీసీ సంఘాల జేఏసీ ఇచ్చిన రేపటి బంద్ కు అన్ని పార్టీలూ మద్దతు పలికాయి. కొద్ది సేపటి క్రితం ఇదే విషయమై సీపీఎం నాయకులు గవర్నర్ ను కలిసేందుకు రాజ్ భవన్ కు రాగా.. లోనికి అనుమతించలేదు. దీంతో వారు రాజ్ భవన్ వద్ద ఆందోళనకు దిగారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ.. బీసీ రిజర్వేషన్లకు బీజేపీ అడ్డంకి అని విమర్శించారు. ఈ ఆందోళనలో ఎస్ వీరయ్య, సాగర్, తమ్మినేని వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.ఇదిలా ఉండగా రేపటి బంద్ ను విజయవంతం చేయాలని కోరుతూ ఆర్ కృష్ణయ్య, మందకృష్ణమాదిగ, అద్దంకి దయాకర్ సహా పలువురు నేతలు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అద్దంకి మాట్లాడుతూ.. బీజేపీ అనుకుంటే బీసీలకు 42% రిజర్వేషన్లు సాధ్యమేనని అన్నారు. తెలంగాణ అసెంబ్లీ, కౌన్సిల్ పాస్ చేసిన బిల్లులను ఆమోదించకుండా నెలల తరబడి పెండింగ్ లో పెట్టిన బీజేపీ ఇప్పుడు బంద్ లో పాల్గొంటోంది.. అంటే బీసీ రిజర్వేషన్ల బిల్లులు పాస్ చేసినట్టు భావించాలా? అని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ దక్కకుండా అడ్డుకున్నది కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మాత్రమే అని

వివరాలు 2లో..

## నటుడు విజయ్ టీవీకే గుర్తింపు పొందిన పార్టీ కాదు

- కరూర్ తొక్కిసలాట ఘటనలో 41 మంది మృతి
- టీవీకే పార్టీ గుర్తింపు రద్దు చేయాలని ప్రజా ప్రయోజన వ్యాజ్యాలు
- గుర్తింపు లేనందున హోదా రద్దు అభ్యర్థన నిలబడదని కోర్టుకు తెలిపిన ఈసీ




**హైదరాబాద్ పెన్ పవర్:**తమిళ నటుడు విజయ్‌కు చెందిన టీవీకే గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ కాదని కేంద్ర ఎన్నికల సంఘం హైకోర్టు ధర్మాసనానికి నివేదించింది. కరూర్‌లో విజయ్ ప్రచార

వివరాలు 2లో..

## పర్మిషన్లు లేని పార్టీలకు ఫామ్ హౌస్ లు, రిసార్ట్ లు ఇవ్వొద్దు

### మహేశ్వరం డీసీపీ వార్నింగ్..




**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో రిసార్ట్ లు, ఫామ్ హౌస్ లు పుట్టగొడుగుల్లా పెరిగిపోతున్నాయి.. సిటీ శివారు ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ స్పీడ్ గా పెరుగుతుండటం ఒక కారణమైతే.. హైదరాబాద్ లో పార్టీ కల్చర్ వేగంగా పెరుగుతుండటం మరో కారణమని చెప్పాలి. హైదరాబాద్ శివార్లలో తరచూ ఎక్కడో ఒక చోట రేవ్ పార్టీలు, డ్రగ్స్ పార్టీల గురించి వార్తలొస్తూనే ఉన్నాయి. పోలీసులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపడుతున్నప్పటికీ ఈ కల్చర్ కి ఫుల్ స్టాప్ పడట్లేదు. ఇటీవల మహేశ్వరంలో ఓ ఫామ్ హౌస్ లో రేవ్ పార్టీని పోలీసులు భగ్నం చేసిన సంగతి తెలిసిందే.

వివరాలు 2లో..

# అర్థం చేసుకోలేకపోతే నేనేం చేయాలి

### ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులపై కర్ణాటక సీఎం



- కర్ణాటకలో సామాజిక, ఆర్థిక సర్వేపై నారాయణమూర్తి దంపతులు అర్థం చేసుకోలేకపోతున్నారని వ్యాఖ్య
- రాష్ట్రంలో జరుగుతున్న సర్వేపై ఆ దంపతులకు కొన్ని అపోహలు ఉన్నాయన్న సిద్ధరామయ్య
- నారాయణమూర్తి దంపతులు భావిస్తున్నట్లు ఇది వెనుకబడిన వర్గాల సర్వే కాదన్న ముఖ్యమంత్రి

**పెన్ పవర్ డెస్క్:**కర్ణాటకలో కొనసాగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేను నారాయణమూర్తి దంపతులు అర్థం చేసుకోలేకపోతే తానేమీ చేయలేనని ముఖ్యమంత్రి సిద్ధరామయ్య అన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న సర్వేపై

వివరాలు 2లో..

# హరీష్ రావు నీచమైన స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారు

మాజీ మంత్రి హరీష్ రావుకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు మంత్రి సీతక్క. తల్లిదండ్రుల సాక్షిగా ప్రమాణం చేసి చెప్తున్నా గురువారం ( అక్టోబర్ 16 ) జరిగిన క్యాబినెట్ లో ఎలాంటి రాద్ధాంతం జరగలేదని అన్నారు. క్యాబినెట్లో రాద్ధాంతం జరిగిందని హరీష్ రావు నిరూపించగలడా అంటూ ప్రశ్నించారు సీతక్క.క్యాబినెట్ ఎజెండా, ప్రజల సమస్యలు తప్పా ఇంకేమీ చర్చ జరగలేదని.. జరగని విషయాలను జరిగిందని మాట్లాడి హరీష్ రావు దిగజారిపోయారని అన్నారు. హరీష్ రావు నీచమైన స్థాయికి

వివరాలు 2లో..



## గోషామహల్ నియోజకవర్గంలో రూ. 110 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా


- నియోజకవర్గంలోని కుల్సుంపురాలో ఆక్రమణలు
- 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకున్న హైడ్రా
- ఈ భూమి తనదిగా చెబుతున్న అశోక్ సింగ్ అనే వ్యక్తి
- కోర్టులో ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ నగరంలోని కుల్సుంపురాలో దాదాపు రూ. 110 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని హైడ్రా పరిరక్షించింది. గోషామహల్ నియోజకవర్గం పరిధిలోని కుల్సుంపురాలో జరిగిన ఆక్రమణలను తొలగించి, 1.30 ఎకరాల ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకుంది.ప్రజా వసరాల కోసం ఈ భూమిని ఉపయోగించాలని ప్రభుత్వం గతంలో భావించింది. ముఖ్యంగా, ఈ స్థలాన్ని డబుల్ బెడ్‌రూం ఇళ్ల నిర్మాణానికి కేటాయించే యోచనలో ప్రభుత్వం ఉంది.ఈ నేపథ్యంలో, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ ఈ భూమిని పరిరక్షించాల్సిందిగా హైడ్రాను కోరారు. స్థానికులు కూడా భూ ఆక్రమణలపై హైడ్రాకు ఫిర్యాదు చేశారు. హైడ్రా కమిషనర్ రంగనాథ్ ఆదేశాల మేరకు శుక్రవారం హైడ్రా సిబ్బంది ఆక్రమణలను తొలగించారు.

వివరాలు 2లో..

## నితీశ్ నాయకత్వంలోనే ఎన్నికలు.. కానీ సీఎం అభ్యర్థిపై మెలిక పెట్టిన అమిత్ షా!



- బీహార్ ఎన్డీయేలో విభేదాలు లేవన్న కేంద్రమంత్రి అమిత్ షా
- నితీశ్ కుమార్ నాయకత్వంలోనే ఎన్నికల బరిలోకి దిగుతామని స్పష్టీకరణ
- ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎన్నికల తర్వాతే నిర్ణయిస్తామని వెల్లడి

**హైదరాబాద్ పెన్ పవర్:**బీహార్ అసెంబ్లీ ఎన్నికల వేడి రాజుకుంటున్న తరుణంలో, ఎన్డీయే కూటమి ముఖ్యమంత్రి అభ్యర్థిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో నితీశ్ కుమార్ నాయకత్వంలోనే కూటమి పోటీ చేస్తుందని స్పష్టం చేసిన ఆయన, ఎన్నికల తర్వాతే ముఖ్యమంత్రి ఎవరనేది నిర్ణయిస్తామని చెప్పి రాజకీయంగా ఆసక్తిని రేకెత్తించారు.

వివరాలు 2లో..

## లక్ష మంది బోగస్ ఉద్యోగులు.. పదేండ్లలో రూ. 15వేల కోట్ల స్కాం.!




**హైదరాబాద్ పెన్ పవర్:** పదేళ్ల బీఆర్ఎస్ సర్కార్ హయాంలో అవినీతి అక్రమాలు రోజుకోటి బయటపడుతున్నాయి. ప్రభుత్వంలోని పలు శాఖల్లో భారీగా బోగస్ ఉద్యోగులు ఉన్నట్లు విచారణలో బయటపడింది. బోగస్ ఉద్యోగుల పేరుతో నెలనెల జీతాలు తీసుకుంటూ వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లు తేలింది. ప్రభుత్వ విభాగాలు, పలు శాఖల్లో దాదాపు లక్ష మంది బోగస్ ఉద్యోగులున్నట్లు గుర్తించింది తెలంగాణ ప్రభుత్వం. వీరి వల్ల ఏటా రూ.1500 కోట్ల జీతాలు దుబారా అయ్యాయని అంచనాకు వచ్చింది. గడిచిన పదేండ్లలో

వివరాలు 2లో..

## మావోయిస్టు ఉద్యమానికి పెను దెబ్బ: ఒకేసారి 200 మంది లొంగుబాటు

- బస్తర్‌లో లొంగిపోనున్న మావోయిస్టులు
- సీఎం విష్ణు దేవ్ సాయి సమక్షంలో లొంగుబాటు కార్యక్రమం
- మావోయిస్టు ఉద్యమానికి తగిలిన అతిపెద్ద ఎదురుదెబ్బ
- ప్రభుత్వ లొంగుబాటు, పునరావాస విధానం విజయవంతం
- రెండు రోజుల్లోనే 258 మంది మావోల లొంగుబాటు



**హైదరాబాద్ పెన్ పవర్:**ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టు ఉద్యమానికి అతిపెద్ద ఎదురుదెబ్బ తగిలింది. దండకారణ్యం ప్రాంతానికి చెందిన సీనియర్ నాయకులు సహా సుమారు 200 మంది

వివరాలు 2లో..



## భారతదేశ పురోగతికి నదులే రహదారులు

- జలమార్గాల అభివృద్ధిపై కేంద్ర మంత్రి సోనోవాల్ వ్యాసం షేర్ చేసిన ప్రధాని మోదీ
- 2014లో 5గా ఉన్న జాతీయ జలమార్గాలు ఇప్పుడు 111కి పెంపు
- పదేళ్లలో 18 నుంచి 145 మిలియన్ టన్నులకు చేరిన సరకు రవాణా
- రివర్ టూరిజంలోనూ భారీ వృద్ధి... 25 క్రూయిజ్ నౌకలు ఏర్పాటు
- వికసిత్ భారత్ లక్ష్యంలో జలమార్గాలే కీలకమన్న కేంద్రం

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్

ఆంధ్రప్రదేశ్‌కు దేశంలోనే అతి పెద్ద డేటా సెంటర్ రావడం సంచలనంగా మారింది. ఇష్టం లేని వాళ్లు అదో నిరర్థక పెట్టుబడి అంటున్నారు. భారీ రాయితీలు ఇచ్చారని అంటున్నారు. ఎవరి వాదన వారు చెబుతున్నారు. కానీ ఆ పెట్టుబడి ఎంత ముఖ్యమైనదో.. ఇండస్ట్రీ గుర్తించింది. అందుకే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను వారు చూస్తున్నారు. ఏపీలో వేగంగా సాగుతున్న మౌలిక సదుపాయాల నిర్మాణాలు, ఎకో సిస్టమ్ ఏర్పాటు వంటివి ముందు ముందు పెట్టుబడుల వెల్లువకు కారణం కాబోతున్నాయని ఇప్పటికే ఇండస్ట్రీ వర్గాల్లో స్పష్టత ఉంది. ఆంధ్రప్రదేశ్ ఇప్పుడు పారిశ్రామిక వర్గాలకు మొదటి చాయిస్ గా మారింది. ఏపీ ప్రభుత్వం ఇస్తున్న రాయితీలు, ప్రోత్సాహకాలు అందర్నీ ఆకర్షిస్తున్నాయి. నిజానికి ఏపీకి రావాల్సిన అవసరం ఏ పారిశ్రామిక సంస్థకూ లేదు. ఎందుకంటే ఏపీకి మూడు వైపులా హైదరాబాద్, చెన్నై, బెంగళూరు ఉన్నాయి. ఆ నగరాలు ఉన్న మూడురాష్ట్రాలు పారిశ్రామికంగా ఎంతో ముందు ఉన్నాయి. వాటి వైపు వెళ్లకుండా.. ఏపీకి పరిశ్రమల్ని తీసుకురాగలగడం చిన్న విషయం కాదు. కానీ పదహారు నెలల్లోనే అలాంటి సమస్యల్ని పరిష్కరించి ఏపీ పారిశ్రామిక వర్గాలను ఆకట్టుకుంటోంది. ఏపీతో చర్చలు జరిపేందుకు పెద్ద ఎత్తున పారిశ్రామికవర్గాలు ఆసక్తి చూపిస్తున్నాయి. గతంలో చర్చలు జరిపిన ఫాక్స్ కాన్ వంటి సంస్థలు ఇప్పుడు తమ పెట్టుబడుల ప్రణాళికల్ని వేగవంతం చేసేందుకు ముందుకు వస్తున్నాయి. గూగుల్ డేటా సెంటర్ కారణంగా అక్కడ తమ కార్యకలాపాలు ప్రారంభించేందుకు పెద్ద ఎత్తున ఇతర సంస్థలూ ముందుకు వస్తున్నాయి. కాగ్నిజెంట్ , యాక్సెంచర్ లాంటివే కాదు.. మధ్యస్థ ఐటీ కంపెనీలు కూడా పెద్ద ఎత్తున తమ కార్యాలయాలు ఏర్పాటు చేయనున్నాయి. విశాఖలో నవంబర్‌లో జరగనున్న పెట్టుబడుల సదస్సులో పాల్గొనే .. ప్రపంచప్రసిద్ధ పారిశ్రామిక వేత్తల సంఖ్య గూగుల్ పెట్టుబడి కారణంగా పెరిగే అవకాశం ఉంది. అత్యంత ప్రతిష్టాత్మకంగా సీఐఐ ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ సదస్సు రాష్ట్ర పెట్టుబడుల చరిత్రను తిరిగరాసే అవకాశం ఉంది. అందు కోసం చాలా కాలం నుంచే ప్రభుత్వం కసరత్తు చేస్తోందిఐదు సంవత్సరాల్లో ఇరవై లక్షల ఉద్యోగాలు కల్పించడమే లక్ష్యంగా నారా లోకేష్ పెట్టుబడులను ఆకర్షించేందుకు ప్రయత్నిస్తోంది. ఎంవోయూలు చేసుకుని టైంపాస్ చేయాలని ఆయన అనుకోవడం లేదు. నేరుగా ఎగ్జిక్యూషన్ కే ప్రాధాన్యం ఇస్తున్నారు. పనులు ప్రారంభించేలా ఒప్పందాలు చేసుకుంటున్నారు. అందుకే.. పెట్టుబడులు గ్రౌండింగ్ కోసం ఎదురు చూడాల్సిన పనిలేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. లోకేష్ మార్క్ ఎకోసిస్టమ్ ఏపీని పెట్టుబడుల స్వర్గధామంగా మార్చనుంది.

# బీసీ రిజర్వేషన్లపై అన్ని వేళ్లూ బీజేపీ వైపే.!

- మొదటి పేజీ తరువాయి

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. రాష్ట్రం నుంచి అఖిలపక్షంగా వచ్చి రాష్ట్రపతిని, ప్రధానమంత్రిని కలుస్తామని అడిగినా అపాయింట్ మెంట్ ఇవ్వలేదని మండిపడ్డారు. ప్రధాని, రాష్ట్రపతి అపాయింట్ మెంట్ ఇప్పించేందుకు బీజేపీ స్టేట్ చీఫ్ రాంచందర్ రావు చొరవ తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా బీజేపీ నుంచి రాజ్యసభ ఎంపీగా కొనసాగుతున్న ఆర్ కృష్ణయ్య నిన్న మీడియాతో మాట్లాడుతూ.. తాను ఏ పార్టీలో చేరలేదని, బీసీ ఉద్య నాయకుడిగా పార్టీలే తనను చేర్చుకున్నాయని అన్నారు. బీసీ రిజర్వేషన్ల కోసం బీజేపీపైనా ఒత్తిడి తెస్తానని కుండబద్దలు కొట్టారు. దీంతో ఇప్పుడు బీసీ రిజర్వేషన్ల విషయంలో అందరి వేళ్లూ బీజేపీని చూపిస్తుండటం గమనార్హం.

## జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలవాలి.. అభివృద్ధి జరగాలి

- మొదటి పేజీ తరువాయి

చేశారు. తాము రెండేండ్లలో ఏం చేశామో చెప్తామని వివరించారు. ప్రజాభిప్రాయం మేరకే నవీన్ యాదవ్ కు టికెట్ కేటాయించినట్టు చెప్పారు. కంటోన్మెంట్ లో శ్రీ గణేశ్ ను గెలిపించినట్టుగానే జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ ను గెలిపించాలని కోరారు. తెలంగాణలో ప్రజా పాలన కొనసాగుతోందని, జూబ్లీహిల్స్ ను రోల్ మోడల్ గా తీర్చి దిద్దుతామని చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. తనకుకు టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధితో జూబ్లీహిల్స్ లో గెలుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలు కాంగెస్ పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించబోతున్నారని అన్నారు. నవీన్ యాదవ్ నామినేషన్ కార్యక్రమంలో కార్మిక, గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మేయర్ గద్వాల విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## హరీష్ రావు నీచమైన స్థాయికి దిగజారి మాట్లాడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

దిగజారి మాట్లాడుతున్నారని మండిపడ్డారు సీతక్క.
నిన్న ఇండివిజువల్ గా సీఎం తో మాట్లాడినపుడు కూడా ఇతర మంత్రుల మీద చర్చ చేయలేదని అన్నారు సీతక్క. రాష్ట్రంలో గన్ కల్చర్ తెచ్చింది బీఆర్ఎస్ పార్టీనే అని అన్నారు. అబద్ధానికి ఆరడుగుల సాక్ష్యం హరీష్ రావు అన్ని అన్నారు సీతక్క. బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే రోడ్లపై అడ్వకేట్లను చంపిందని అన్నారు. దండుపాళ్యం, దండుకున్న పాళ్యం బీఆర్ఎస్ పార్టీనే అని ఎద్దేవా చేశారు.
కేసీఆర్ ఫాం హౌజ్ కి పరిమితమైతే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలన అందిస్తున్నారని అన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో తూ తూ మంత్రంగా క్యాబినెట్
సమావేశాలు జరిగేవని.. కేసీఆర్ బయటకి రాకపోయేవారని అన్నారు. హరీష్ రావుపై కేసీఆర్ కూతురు అనేక విషయాలను బయట పెట్టిందని.. కవిత ఆరోపణలపై హరీష్ సమాధానం చెప్పాలని అన్నారు సీతక్క.

## లక్ష మంది బోగస్ ఉద్యోగులు.. పదేండ్లలో రూ. 15వేల కోట్ల స్కాం.!

- మొదటి పేజీ తరువాయి

బోగస్ ఉద్యోగుల పేరిట రూ.15 వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు గండిపడింది. అవుట్ సోర్సింగ్ ఏజెన్సీలు, కాంట్రాక్టు మ్యాన్ పవర్ కంపెనీలు ఏర్పాటు చేసిన కొందరు నాయకులు, బడాబాబులు ఇదంతా దోచుకున్నట్లు నిర్ధారణ అయ్యింది. దీంతో బోగస్ ఉద్యోగుల జీతాలు అక్టోబర్ నుంచి నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. మాజీ సీఎస్ శాంతి కుమారి ఆధ్వర్యంలో వేసిన త్రిసభ్య కమిటీ రిపోర్టులో ఈ వాస్తవాలు బయటపడ్డాయి. రాష్ట్ర వ్యాప్తంగా నాలుగు లక్షల మంది అవుట్ సోర్సింగ్ ఉద్యోగులు ఉన్నట్లు తేల్చిన కమిటీ..అందులో
కేవలం రెండు లక్షల మంది పూర్తిస్థాయిలో ఉన్నట్లు గుర్తించారు. సెప్టెంబర్ 30 వరకు సగం మంది ఉద్యోగులు మాత్రమే బ్యాంక్ ఖాతాలు, ఆధార్ వివరాలు ఇచ్చారు. మిగిలిన వారు అక్టోబర్ 25 వరకు ఆధార్ వివరాలివ్వాలని కమిటీ ఆదేశాలు జారీ చేసింది.

## పర్మిషన్లు లేని పార్టీలకు ఫామ్ హౌస్ లు, రిసార్ట్ లు ఇవ్వొద్దు

- మొదటి పేజీ తరువాయి

ఈ క్రమంలో శుక్రవారం ( అక్టోబర్ 17 ) మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి ఫామ్ హౌస్, రిసార్ట్ యజమానులకు హెచ్చరికలు జారీ చేశారు. ఫామ్ హౌస్ నిర్వాహకులు నిబంధనలు తప్పకుండా పాటించాలి, లేదంటే చర్యలు తప్పవని హెచ్చరించారు మహేశ్వరం డీసీపి సునీతా రెడ్డి . మహేశ్వరం వేగంగా అభివృద్ధి చెందడంతో ఫామ్ హౌస్, రిసార్ట్ లు ఏర్పాటు చేస్తున్నారని... ఫార్మ్ హౌస్, రిసార్ట్ యజమానులు, నిర్వాహకులు తప్పనిసరిగా పార్టీలకు కచ్చితంగా అనుమతులు తీసుకొని ఫంక్షన్లు ఏర్పాటు చేసుకోవాలని హెచ్చరించారు. ఫామ్ హౌస్, రిసార్ట్ లలో మొత్తం కనిపించేలా సీసి కెమెరాలు కచ్చితంగా ఏర్పాటు చెయ్యాలని అన్నారు.
ఏదైనా పోలీస్ అనుమతులు కావాలంటే ఆన్లైన్ ద్వారా అప్లై చేసుకోవాలని... పోలీసులు ఫార్మ్ హౌస్, రిసార్ట్ లను పరిశీలించినప్పుడు సహకరించాలని అన్నారు.
కుటుంబ అవసరాల
కోసం ఫామ్ హౌస్ లు అద్దెకు తీసుకునే వాళ్ళు కూడా అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు. ఈవెంట్లు, పార్టీల్లో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు చేపట్టకుండా, డ్రగ్, ముజ్రా లాంటివి జరగకుండా చూడాల్సిన బాధ్యత నిర్వహకులదేనని అన్నారు. వాహన దారులు డ్రంక్ అండ్ డ్రైవ్ చేసి వారి, ఇతరుల ప్రాణాలకు హాని తలపెట్టొద్దన్నారు.

## గోషామహల్ నియోజకవర్గంలో రూ. 110 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

- మొదటి పేజీ తరువాయి

అయితే, అశోక్ సింగ్ అనే వ్యక్తి ఈ భూమి తనదని వాదిస్తున్నాడు. ఈ క్రమంలో, సిటీ సివిల్ కోర్టు ప్రభుత్వానికి అనుకూలంగా తీర్పు వెలువరించింది. ఇదివరకే రెవెన్యూ అధికారులు రెండుసార్లు ఈ భూమిలో ఆక్రమణలను తొలగించారు. అయినప్పటికీ, అశోక్ సింగ్ ఆ స్థలాన్ని ఖాళీ చేయలేదు. అంతేకాకుండా, ఖాళీ చేయించేందుకు ప్రయత్నించిన అధికారులపై దాడులకు పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.
అశోక్ సింగ్‌పై లంగర్‌హౌస్, మంగళ్‌హాట్, షాహినాయత్‌గంజ్ పోలీస్ స్టేషన్‌లలో ఎనిమిదికి పైగా కేసులు నమోదయ్యాయి.

## అర్థం చేసుకోలేకపోతే నేనేం చేయాలి

- మొదటి పేజీ తరువాయి

ఆ దంపతులకు కొన్ని అపోహలున్నాయని, ఇది వెనుకబడిన వర్గాల సర్వే అనే అభిప్రాయంతో వారు ఉన్నారని ఆయన వ్యాఖ్యానించారు.
కర్ణాటకలో జరుగుతున్న సామాజిక, ఆర్థిక సర్వేను ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు తిరస్కరిస్తూ, తమది వెనుకబడిన వర్గాలకు చెందిన కుటుంబం కాదని, ఈ సమీక్షలో పాల్గొనడం వల్ల కమిషన్‌కు లేదా ప్రభుత్వానికి ఎలాంటి ప్రయోజనం చేకూరదని అన్నారు. దీనిపై సిద్ధరామయ్య స్పందించారు. ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు భావిస్తున్నట్లుగా ఇది వెనుకబడిన తరగతుల సర్వే కాదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. ఇది ఏడు కోట్ల జనాభా సర్వే అని ఇప్పటికి ఇరవై సార్లు చెప్పామని అన్నారు. వారు ఏది కావాలంటే అది రాసుకోనివ్వండని, ఈ సర్వే దేని గురించో ప్రజలు అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. నారాయణమూర్తి దంపతులు అర్థం చేసుకోకుంటే తానేం చేయగలనని ఆయన ప్రశ్నించారు. రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పిస్తున్నామని, ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు నెలకు రూ. 2 వేల ఆర్థిక సాయం అందిస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఈ పథకాల్లో అగ్రవర్ణ మహిళలు, దారిద్ర్యరేఖకు ఎగువన ఉన్న మహిళలులేరా అని సిద్ధరామయ్య ప్రశ్నించారు. ఈ సర్వేపై పలుమార్లు ప్రభుత్వం నుంచి స్పష్టత వచ్చినప్పటికీ వారి అపోహలు తొలగిపోలేదని ఆయన అన్నారు. కేంద్రం ఇప్పుడు కులగణనతో ముందుకు వస్తుందని, దీనిపై నారాయణమూర్తి దంపతులు ఏం సమాధానం చెబుతారని ఆయన ప్రశ్నించారు.

## నటుడు విజయ్ టీవీకే గుర్తింపు పొందిన పార్టీ కాదు

- మొదటి పేజీ తరువాయి

సభలో తొక్కిసలాట జరిగి 41 మంది మృతి చెందడం దేశవ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో విజయ్ పార్టీ గుర్తింపును రద్దు చేయడంతో పాటు రాజకీయ పార్టీల ప్రచార సభల్లో మహిళలు, చిన్నారులు పాల్గొనకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ మద్రాస్ హైకోర్టులో పలు ప్రజాప్రయోజన వ్యాజ్యాలు దాఖలయ్యాయి. వీటిని సీజే జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ, జస్టిస్ జీ అరుల్ మరుగణ్‌ల ధర్మాసనం విచారించింది. ఎన్నికల సంఘం తరపు న్యాయవాది నిరంజన్ రాజగోపాల్ కోర్టులో వాదనలు వినిపించారు. టీవీకే పార్టీకి గుర్తింపు లేనందున ఆ పార్టీకి ఆ హోదా రద్దు చేయాలనే అభ్యర్థన నిలబడదని కోర్టుకు తెలిపారు. మరోవైపు, కరూర్ తొక్కిసలాట ఘటనకు సంబంధించి సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్లు మినహా ఈ కేసుల విచారణకు ఒక ధర్మాసనాన్ని ఏర్పాటు చేసేందుకు వీలుగా వాటన్నింటినీ హైకోర్టు పాలనా వ్యవహారాల విభాగం ముందు ఉంచాలని రిజిస్ట్రీని ఆదేశించింది.

## నితీశ్ నాయకత్వంలోనే ఎన్నికలు.. కానీ సీఎం అభ్యర్థిపై మెలిక పెట్టిన అమిత్ షా!

- మొదటి పేజీ తరువాయి

బీహార్‌లోని అధికార ఎన్డీయే కూటమిలో సీట్ల పంపకాలపై విభేదాలు తలెత్తాయని, పార్టీల మధ్య మనస్పర్థలు వచ్చాయని మీడియాలో వస్తున్న వార్తలపై అమిత్ షా స్పందించారు. అవన్నీ నిరాధారమైన కథనాలని, వాటిలో ఎలాంటి నిజం లేదని కొట్టిపారేశారు. కూటమిలో ఎలాంటి విభేదాలు లేవని, అన్ని మిత్రపక్షాలు ఐక్యంగానే ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి అభ్యర్థి గురించి అమిత్ షా మాట్లాడుతూ, "నితీశ్ కుమార్ సీఎం అవుతారా? లేదా? అని నిర్ణయించేది నేను కాదు. ప్రస్తుతానికి ఆయన నాయకత్వంలోనే మేము ఎన్నికలకు వెళుతున్నాం. ఎన్నికల ఫలితాలు వెలువడిన తర్వాత బీజేపీ, దాని మిత్రపక్షాలన్నీ కలిసి కూర్చొని తమ నాయకుడిని ఎన్నుకుంటాయి" అని వివరించారు. ఈ వ్యాఖ్యలతో సీఎం అభ్యర్థిపై ఒకరకమైన సస్పెన్స్‌ను కొనసాగించారు. 2020 ఎన్నికల నాటి పరిస్థితులను ఆయన గుర్తుచేశారు. "గత ఎన్నికల్లో జేడీయూ కన్నా బీజేపీ ఎక్కువ స్థానాలు గెలుచుకుంది. ఆ సమయంలో నితీశ్ కుమార్ స్వయంగా ప్రధాని మోదీని కలిసి, బీజేపీ నుంచే ముఖ్యమంత్రి ఉండాలని ప్రతిపాదించారు. కానీ, మేము మిత్రపక్షానికి, సీనియారిటీకి ఎప్పుడూ గౌరవం ఇస్తాం. అందుకే నితీశ్‌ను సీఎం చేశాం" అని అమిత్ షా తెలిపారు.కాగా, బీహార్ అసెంబ్లీ ఎన్నికలు రెండు దశల్లో జరగనున్నాయి. నవంబర్ 6న తొలి దశ, నవంబర్ 11న రెండో దశ పోలింగ్ జరగనుంది. నవంబర్ 14న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. ఈ ఎన్నికల్లో ఎన్డీయే కూటమి గత రికార్డులన్నింటినీ బద్దలు కొట్టి ఘన విజయం సాధిస్తుందని అమిత్ షా ధీమా వ్యక్తం చేశారు.

## మావోయిస్టు ఉద్యమానికి పెను దెబ్బ: ఒకేసారి 200 మంది లొంగుబాటు

- మొదటి పేజీ తరువాయి

మావోయిస్టులు శుక్రవారం ఆయుధాలను వదిలి జనజీవన స్రవంతిలో కలవనున్నారు. బస్తర్‌లో ముఖ్యమంత్రి విష్ణు దేవ్ సాయి సమక్షంలో ఈ చారిత్రాత్మక లొంగుబాటు కార్యక్రమం జరగనుంది. కొన్నేళ్లుగా రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలకు పెనుసవాలుగా మారిన మావోయిస్టు ఉద్యమాన్ని ఈ ఘటన తీవ్రంగా దెబ్బతీసింది. ప్రభుత్వ విధానాలు, భద్రతా బలగాల కృషితోనే ఇది సాధ్యమైందని బస్తర్ ఐజీ పి. సుందర్‌రాజ్ తెలిపారు. మావోయిస్టు ఉద్యమాన్ని బలహీనపరచడంలో తాము సఫలమవుతున్నామని చెప్పడానికి ఈ భారీ లొంగుబాటే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. హింసను వీడి వచ్చే మావోయిస్టుల కోసం ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం అమలు చేస్తున్న లొంగుబాటు, పునరావాస విధానం సత్ఫలితాలనిస్తోంది. ఈ విధానం కింద లొంగిపోయిన వారికి ఆర్థిక సహాయం అందించడంతో పాటు, వారు తిరిగి సమాజంలో గౌరవంగా బతికేందుకు అవసరమైన తోడ్పాటును ప్రభుత్వం అందిస్తోంది. గత కొద్ది రోజులుగా మావోయిస్టుల లొంగుబాట్లు గణనీయంగా పెరిగాయి. కేవలం ఒక్క రోజు క్రితమే టాప్ కమాండర్ రూపేశ్‌తో సహా 170 మంది లొంగిపోయారు. అంతకుముందు, అక్టోబర్ 15న సుక్మా జిల్లాలో రూ.50 లక్షల సమష్టి బహుమతి ఉన్న 27 మంది మావోయిస్టులు ఆయుధాలు అప్పగించారు. గత రెండు రోజుల్లో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర వ్యాప్తంగా మొత్తం 258 మంది లొంగిపోయినట్లు తెలుస్తోంది. మరోవైపు,
2026 మార్చి 31 నాటికి దేశం నుంచి మావోయిజాన్ని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యమని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టం చేశారు. హింసను వీడి జనజీవన స్రవంతిలో చేరాలని, వారికి ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుందని ఆయన మావోయిస్టులకు పిలుపునిచ్చారు. ఉద్యమంలోని అంతర్గత విభేదాలు, స్థానిక ప్రజల నుంచి మద్దతు కరువవడం వంటి కారణాలతో మావోయిస్టులు లొంగుబాటుకు మొగ్గుచూపుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు.

## భారతదేశ పురోగతికి నదులే రహదారులు

భారతదేశ నదులు కేవలం వారసత్వ చిహ్నాలు మాత్రమే కావని, అవి దేశ ప్రగతికి కొత్త రహదారులుగా మారాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అభిప్రాయపడ్డారు. గత కొన్నేళ్లుగా దేశంలో జలమార్గాలను అభివృద్ధి చేయడం ద్వారా రవాణా, పర్యాటక రంగాలు బలోపేతం అయ్యాయని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు కేంద్ర మంత్రి శర్బానంద సోనోవాల్ రాసిన ఒక ప్రత్యేక కథనాన్ని ప్రధాని శుక్రవారం తన 'ఎక్స్' సోషల్ మీడియా ఖాతాలో పంచుకున్నారు."వికసిత్ భారత్ నిర్మాణం దిశగా పునరుజ్జీవం పొందిన మన జలమార్గాలు ఎలా పయనిస్తున్నాయో" వివరిస్తూ సోనోవాల్ ఈ వ్యాసాన్ని రాశారు. ఒకప్పుడు మన దేశంలో నదులే ప్రధాన రవాణా మార్గాలుగా ఉండేవని, రోడ్లపై ట్రక్కుల హవా పెరగకముందే పట్నా, దిబ్రూగఢ్ వంటి ప్రాంతాల నుంచి కోల్‌కతాకు సరుకులు నదుల మీదుగానే చేరేవని సోనోవాల్ గుర్తుచేశారు. "భారత నదులే మన తొలి హైవేలు. కాలక్రమేణా రైలు, రోడ్డు మార్గాలు రావడంతో వాటి ప్రాధాన్యం తగ్గింది" అని ఆయన తెలిపారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం, భారత అంతర్గత జలమార్గాల ప్రాధికార సంస్థ (ఐడబ్ల్యూఏఐ) కృషితో ఇప్పుడు నదులకు మళ్లీ పూర్వ వైభవం వస్తోందని సోనోవాల్ వివరించారు. 2014 వరకు దేశంలో కేవలం 5 జాతీయ జలమార్గాలు మాత్రమే ఉండగా, ఇప్పుడు వాటి సంఖ్య 111కి పెరిగిందని, వీటిలో 32 ఇప్పటికే కార్యకలాపాలు సాగిస్తున్నాయని ఆయన వెల్లడించారు. ఈ మార్పు వల్ల తక్కువ ఇంధన వినియోగం, తక్కువ కాలుష్యం, చౌకైన రవాణా వంటి ప్రయోజనాలు కలుగుతాయని అన్నారు.జలమార్గాల ద్వారా సరకు రవాణాలో అద్భుతమైన పురోగతి కనిపిస్తోందని గణాంకాలతో సహా వివరించారు. 2013-14లో కేవలం 18 మిలియన్ టన్నులుగా ఉన్న సరకు రవాణా, 2024-25 నాటికి 145 మిలియన్ టన్నులకు పెరిగిందని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో 2030 నాటికి 200 మిలియన్ టన్నులు, 2047 నాటికి 250 మిలియన్ టన్నుల లక్ష్యాన్ని ప్రభుత్వం నిర్దేశించుకుందని తెలిపారు.
అదే సమయంలో నదీ పర్యాటకం (రివర్ టూరిజం) కూడా వేగంగా అభివృద్ధి చెందుతోందని సోనోవాల్ అన్నారు. దశాబ్దం క్రితం కేవలం 5 క్రూయిజ్ నౌకలు మాత్రమే ఉండగా, ప్రస్తుతం 13 జలమార్గాల్లో 25 క్రూయిజ్ నౌకలు సేవలందిస్తున్నాయని చెప్పారు. గంగా, బ్రహ్మపుత్ర, కేరళ బ్యాక్‌వాటర్స్ ఈ రంగంలో ముందున్నాయని, వారణాసి, కోల్‌కతా, పాట్నా, గౌహతి వంటి టెర్మినళ్లను ఆధునికీకరిస్తున్నామని ఆయన తన వ్యాసంలో పేర్కొన్నారు.

## ఏకలవ్య నీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తాం

- జిల్లా కలెక్టర్ దృష్టికి సమస్యలు తీసుకువెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తాం.
- మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మారావు.





**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 17.** మండలంలో గల జోలపుట్టు పంచాయతీ, లబ్బూరు ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలో మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి కే ధర్మారావు శుక్రవారం సందర్శించారు. లబ్బూరు ఏకలవ్యలో తీవ్ర నీటి సమస్యతో విద్యార్థినీ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు వివిధ పత్రికలలో, న్యూస్ ఛానల్ లో వచ్చిన కథనాలు, ఏకలవ్య ప్రిన్సిపాల్ నీటి సమస్యపై ఇచ్చిన నివేదికను బట్టి ఎంపీడీవో స్పందించి, శుక్రవారం ఏకలవ్యలో సందర్శించారు. నీటి సమస్యల కొరకు విద్యార్థులు ఎదుర్కొంటున్న పరిస్థితులపై పాఠశాల యాజమాన్యంతో ఆరా తిశారు. పాఠశాల యాజమాన్యం, సంబంధిత అధికారులతో కలసి నీటి వనరులను పరిశీలించారు. పాఠశాల నీటి కుంటాను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ.. నీటి వనరులను పరిశీలించామని, నీటి సమస్య పరిష్కరించుటకు ఉన్నత అధికారుల దృష్టికి నివేదిక అందిస్తామన్నారు. పాఠశాలలో నీటి సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ట్యాంకర్ లోనే నీటిని విద్యార్థులకు అందించాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. శాశ్వతంగా నీటి సమస్య పరిష్కారాన్ని సుమారు పది నుంచి 20 లక్షలు ఖర్చవుతుంది అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నేత జగబంధు మాట్లాడుతూ.. నీటి సమస్య పరిష్కారానికి జిల్లా పరిషత్ చైర్పర్సన్ తో మాట్లాడి నీటి సమస్య పరిష్కారానికి నిధులు కేటాయించుటకు ప్రయత్నిస్తాను అన్నారు. గ్రావిటీ ద్వారా నీటిని అందించే ప్రయత్నం కూడ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సత్యనారాయణ, ఏకలవ్య ప్రిన్సిపాల్ సుమన్, జోలపుట్టు పంచాయతీ సర్పంచ్ దొర నీలకంఠం, మాకవరం పంచాయతీ సర్పంచ్ గంగాధర్, మాజీ సర్పంచ్ రామస్వామి, ట్రైబల్ వెల్ఫేర్ ఇంచార్జ్ ఏఈ (ఎఫ్ఏసి) గంగాధర్, జోలపుట్టు సెక్రెటరీ ప్రవీణ్, పనసపుట్టు సెక్రెటరీ ప్రకాష్, ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రామదాసు, మాజీ సర్పంచ్ పరశురాం, పనసపుట్టు ఉప సర్పంచ్ చిరంజీవి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## టపాసులు అక్రమంగా విక్రయిస్తే చర్యలు తప్పవు.

- టపాసులు కాల్చే సమయంలో తస్మాత్ జాగ్రత్త.
- బాణసంచా నిల్వచేసే ప్రదేశాలు సురక్షితంగా ఉండాలి.
- టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి.
- గుమ్మలక్ష్మీపురం మండల తాసిల్దార్. ఎన్ శేఖర్.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 17. పెన్ పవర్.** మండలంలో దీపావళి పండగ సందర్భంగా అక్రమంగా బాణసంచా విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎమ్మార్వో ఎన్.శేఖర్ హెచ్చరించారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అనుమతులు లేకుండా బాణసంచా దుకాణాలు నిర్వహించరాదని స్పష్టం చేశారు. దీపావళి పండుగ సందర్భంగా ప్రజలు జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి దుకాణదారులు తప్పనిసరిగా ఇసుక, నీటి బకెట్లు, అగ్నిమాపక పరికరాలు సిద్ధంగా ఉంచాలని బాణసంచా నిల్వ ప్రదేశాలు సురక్షితంగా ఉండేలా చూసుకోవాలని సూచించారు. ప్రజలు కూడా టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్తలు పాటించాలి, పిల్లలను పెద్దల పర్యవేక్షణలోనే పండగ జరుపుకోవాలని సూచించారు. శానిటైజర్ వాడిన వెంటనే టపాసులు కాల్చరాదని, నైలాన్ దుస్తులు కాకుండా కాటన్ దుస్తులు మాత్రమే ధరించాలని. అప్రమత్తతతోనే సురక్షిత, ఆనందకర దీపావళి జరుపుకోవాలని ఆయన ప్రజలను సూచించారు.

## బాణ సంచ విక్రయాల కోసం అనుమతులు అవసరం...!

- కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు వెల్లడి



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 17 :** మండలంలోని దీపావళి పండగ సందర్భంగా బాణసంచా విక్రయాల కోసం తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని కొయ్యూరు సీఐ శ్రీనివాసరావు వెల్లడించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ... అక్రమంగా అనుమతులు లేకుండా బాణసంచా విక్రయం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు. ప్రజల భద్రత దృశ్య ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలతో భద్రత ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆయన సూచించారు. బాణసంచ అమ్మకం దారులు ముందుగానే అనుమతులు పొందటం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరుపుకోవచ్చునని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# ఘనంగా థాంక్యూ సీఎం సార్ కార్యక్రమం.





- ధన్యవాదాలు సీఎం సార్. డీఎస్సీ నూతన ఉపాధ్యాయులు.
- డీఎస్సీ అంటే సిబిఎన్. సిబిఎన్ అంటే బిఎస్సి.
- ఉపాధ్యాయులు తల్లిదండ్రులుగా బాధ్యత తీసుకొని విద్యార్థులను తీర్చిదిద్దాలి.
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న విజనరీ రాష్ట్ర ముఖ్యమంత్రి.
- 16 వేల పోస్టులు భర్తీ చేసిన కూటమి ప్రభుత్వం.
- కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే%డ% ప్రభుత్వ విప్. తోయక జగదీశ్వరి.

**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 17. పెన్ పవర్.** మండల కేంద్రంలో శుక్రవారం నాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మెగా డీఎస్సీ ద్వారా కొత్తగా నియమింపబడిన ఉపాధ్యాయుల కార్యక్రమం "థాంక్యూ సీఎం సార్" కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ %డ% కురుపాం శాసనసభ్యురాలు తోయక జగదీశ్వరి పాల్గొన్నారు. ముందుగా మండల విద్యాశాఖ అధికారులు మరియు నూతన ఉపాధ్యాయులు ఎమ్మెల్యే ను ఘనంగా స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణంలో ఉన్న చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలవేసి నమస్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఉపాధ్యాయుడు వృత్తి అనేది దేవుడు ఇచ్చిన గొప్ప వరమని, ఎవరైనా సరే ఉన్నత స్థాయికి వెళ్లాలంటే ఉపాధ్యాయుడే కారణమని, మెగా డీఎస్సీ ద్వారా నూతనంగా వచ్చిన ఉపాధ్యాయులు తల్లిదండ్రులుగా మీరు బాధ్యత తీసుకొని విద్యార్థులకు విలువలతో కూడిన విద్య బోధనలు అందించాలని అన్నారు. విజనరీ లీడర్ సీఎం చంద్రబాబు ఇచ్చి మాట నిలబెట్టుకున్నారని, 16 వేల పోస్టులను భర్తీ చేయడం జరిగిందని అన్నారు. మాట ఇచ్చిన ప్రకారం మెగా డీఎస్సీ నిర్వహించిన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గార్కి కి ధన్యవాదాలు తెలియజేయాలని అన్నారు. విద్యాశాఖ మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ ఎన్ని ఆటంకాలు వచ్చిన సమర్థవంతంగా నిలబడి మెగా డీఎస్సీ ని పూర్తి చేశారని కొనియాడారు. డీఎస్సీ అంటే సిబిఎన్, సిబిఎన్ అంటే డిఎస్సి అని. విద్యార్థుల భావితరాల భవిష్యత్తు కోసం మెరుగైన విద్యను అందించాలని నూతన ఉపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి. బి రాజ్ కుమార్, రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యులు కద్రక మల్లేశ్వరరావు, వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ చైర్ పర్సన్ కద్రక కళావతి, మండల విద్యాశాఖ అధికారులు చంద్రశేఖర్, భీముడు, హరి మాస్టర్, శంకర్రావు, ఎస్ఎంసి చైర్మన్ సొంటేనా రాజేష్, కూటమి నాయకులు క్రాంతి కుమార్, దొరబాబు, మన్మధ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని లకుబాల్య వివాహాలపై అవగాహన...!



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 17 :** మండలంలోని రాజేంద్ర పాలెం ఆశ్రమ బాలికొన్నత పాఠశాలలో జాతీయ బాలికల దినోత్సవం కార్యక్రమం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ అధికారిణి యల్.దేవమణి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు విద్యార్థులను ఉద్దేశించిమాట్లాడుతూ...బాల్య వివాహాల నిషేధ చట్టం 2006 బాలికలకు సంబంధించిన హక్కులు, భద్రత, సంక్షేమం కోసం అమలవుతున్న చట్టాల పై అవగాహన కల్పించారు. ఫోక్సు ఆక్ట్ 2012 పిల్లల పై లైంగిక నేరాల నుండి రక్షణ చట్టం గూర్చి బాలికలకు వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా బాలికలకు బాల్యవివాహాలు పై వ్యాసరచన , వకృత్వ, చిత్రలేఖనం, పాటలు, మ్యూజికల్ చైర్ ఆటల పోటీలు నిర్వహించి, ముఖ్య అతిథిగా హాజరైన యం పి డి ఓ ప్రసాద్ , ఇంచార్జీ హెచ్ఎం సత్యవతి ,సిడిపిఓ బహుమతులు ప్రాదానోత్సవం చేశారు. ఈ కార్యక్రమం లో సూపర్వైజర్ లు విజయలక్ష్మి, సత్యవతి, రామలక్ష్మి, కనకమాహాలక్ష్మి, బిపిసి సోమశేఖర్ ,పాఠశాలసిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ జిఎస్టి సూపర్ సేవింగ్స్ పై అవగాహన సదస్సు

### -ముఖ్య అతిధులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం



**గాజువాక :పెన్ పవర్ ,అక్టోబర్ ,17** జి వి యం సి 87వ వార్డ్ పరిధిలో వడ్లపూడి ఆర్ హెచ్ సి వడ్లపూడి శ్రీ సీతా రామలింగేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో. దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారని అన్నారు. కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని ఇంటింటికి వెళ్లే కరపత్రాలు పంచి ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు రాజన్ రాజు, గాజువాక ఎస్సీ సెల్ సెక్రెటరీ జాన్ రమేష్, సుందర్ సునీల్, పరమానందం, విశ్వేశ్వరరావు, సన్యాసిరావు, నాగేశ్వరరావు, సన్యాసిరావు, తిరుమల నగర్ అసోసియేషన్ సభ్యులు, డ్వాక్రా సీఈఓ, ఆర్ పి, డ్వాక్రా సంఘం మహిళలు, కాలనీ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

### డ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాధం



**కూర్మన్నపాలెం :పెన్ పవర్ ,అక్టోబర్ 17** జి వి యం సి 87వ వార్డ్ పరిధి పాత వడ్లపూడి ప్రాంతంలో డ్రైడే ఫ్రైడే కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాధం పాల్గొని సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు జాగ్రత్తలు వహించాలని, మన చుట్టు ప్రక్కన ఉన్న చెత్తాచెదారం మరియు మంచినీటి నిలవలలో పుట్టే దోమలు హానికరమైన జ్వరాలు కలిగిస్తాయని వాటిని నివారించుకోవడానికి మనం వారానికి ఒక్క రోజైన ఈ మంచి నిలవలను శుభ్రపరచుకుంటే విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా అరికట్టవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ అధ్యక్షులు సాగి విజయరామరాజు, బెల్లంకొండ రాజన్ రాజు, కణితి ఈశ్వరరావు, జాన్ రమేష్, ఆదినారాయణ, సన్యాసిరావు, కనకరాజు, శానిటరీ ఇన్స్పెక్టర్ అప్పారావు, మలేరియా డిపార్ట్మెంట్ సూపర్వైజర్ నరేష్, మలేరియా డిపార్ట్మెంట్ సిబ్బంది, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జీ.కే.వీధిలో ఘనంగా అంతర్జాతీయ బాలికల దినోత్సవ వేడుకలు





**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, అక్టోబర్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం పరిధిలో అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా మండల స్థాయి కార్యక్రమం ఘనంగా నిర్వహించడం జరిగింది. రింతడ ఆశ్రమ పాఠశాలలో ఈ సందర్భంగా విద్యార్థినులతో అవగాహన సమావేశం నిర్వహించడంతో పాటు, ఊరేగింపు ర్యాలీని కూడా నిర్వహించారు. అనంతరం గూడెం కొత్త వీధిలో కార్యక్రమంలో "సూపర్ 50" ప్రాజెక్ట్‌లో ఎంపికైన నలుగురు ప్రతిభావంతులైన విద్యార్థినులు గబ్బడ మౌనిక, కిముడు బిందుశ్రీ,,గెమ్మెలి సుందరి, గుడేపూ విజయ కుమారి లను ఘనంగా సత్కరించారు. అలాగే గూడెం కొత్త వీధి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల కోసం వ్యాస రచన, ఆటల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. బాలికలు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించేలా ప్రోత్సహిస్తూ తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు, ఎంపీడీవో బిహెచ్వి రమణ బాబు, ఎస్ఐ సురేష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రమణ బాబు, తహసీల్దార్ హెచ్. అన్నాజీ రావు, ఎస్.ఐ సురేష్, పాఠశాల హెచ్.ఎం. పల్లవి, పంచాయతీ కార్యదర్శి కిట్లంగి బాలకృష్ణ, ఐసీడీఎస్ సూపర్వైజర్లు డి. వలసమ్మ, డి. మోహినీ, ఎల్.ఎస్. మాలతి దేవితో పాటు అంగన్వాడీ కార్యకర్తలు, విద్యార్థినీలు పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా సాగి, బాలికల భవిష్యత్తు అభివృద్ధికి సమాజం అంతా భుజానికిభుజం కలుపుకుని ముందుకు సాగాలని అధికారులు పిలుపునిచ్చారు.

# కూటమి ప్రభుత్వ మోసాలను బహిర్గతం చేద్దాం



- వాసుపల్లి గణేష్ కుమార్ పిలుపు
- కోటి సంతకాల ఉద్యమంతో ప్రజల్లోకి వెళ్తాం

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 17 :**పేదల కోసం నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించేందుకు రాష్ట్ర ప్రభు త్వం చేస్తున్న ప్రయత్నాలను ప్రజలతో కలిసి అడ్డుకుంటామని మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. శనివారం ఆసీల మెట్ట కార్యాలయంలో దక్షిణ వైసీపీ శ్రేణులకు 'కోటి సంతకాల సేకరణ ఉద్యమ' కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ప్రయోజన కార్యక్రమాలను అబద్ధాల ముసుగు లో దెబ్బతీసే కుట్రను కూటమి ప్రభుత్వం నడుపుతోందని ఆరోపించారు. జగన్మోహన్ రెడ్డి పేదలు కూడా డాక్టర్లు కావాలని, వారికి నాణ్య మైన వైద్యం అందించాలని లక్ష్యంగా పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా 17 మెడికల్ కాలేజీలను నిర్మించారు. కానీ ఇప్పుడు ఆ ప్రజా సంపదను చంద్రబాబు బంధువులు, అనుచరుల చేతుల్లోకి అప్పగించే కుట్ర జరుగుతోంది," అని వాసుపల్లి మండిపడ్డారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం ఐదేళ్లలో రూ. 8,480 కోట్లతో 17 మెడికల్ కాలే జీలు, రూ. 10,032 కోట్లతో విలేజ్ క్లినిక్స్ నిర్మిం చిందని గుర్తుచేశారు. 105 రకాల మందులు, 14 పరీక్షలు గ్రామస్థాయిలో అందుబాటులోకి వచ్చాయి. పేదలకు వైద్యం హక్కుగా మార్చిన జగనన్న పాలనలో అభివృద్ధి స్పష్టంగా కనిపిం చింది, అని ఆయన తెలిపారు.

చంద్రబాబు 14 ఏళ్ల పాలనలో ఒక్క మెడికల్ కాలేజీ కూడా ప్రారంభించలేదని, ఇప్పుడు జగనన్న ప్రారంభించిన అభివృద్ధిని నేలమట్టం చేయాలని చూస్తున్నారని విమర్శించారు.

పేదల హక్కుల కోసం, ప్రజా సంపద రక్షణ కోసం కోటి సంతకాల ఉద్యమాన్ని ప్రతి ఇంటికి తీసుకె ళ్తాం. ప్రజల న్యాయహక్కు కోసం జగన్‌నే ఒకే ఆశ్రయం, అని వాసుపల్లి గణేష్ కుమార్ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్ గాంధీ, జిల్లా నాయకులు, దక్షిణ కార్పొరేటర్లు, వార్డు అధ్యక్షులు, అనుబంధ సంఘాల నేతలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తప్పుడు కమిటీ తీర్మానాలతో, ఆశా కార్యకర్తల పోస్టులు నియామకం తక్షణమే రద్దు చేయాలి.




**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 17:** ఆశ కార్యకర్త పోస్టులు నియామకంలో తప్పుడు కమిటీ తీర్మానాలతో నియామకాలు జరిగింది. తక్షణమే రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఆశా కార్యకర్తల పోస్టుల నియామకంలో ఆయా పంచాయితీల పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, డాక్టర్లు కమిటీ తీర్మానాలను ఆమోదిస్తూ ఆశా కార్యకర్తల నియాకలు జరిగిందని, అది తప్పుడు కమిటీ తీర్మానాలని తక్షణమే రద్దు చేయాలి ఈరోజు గ్రీవెన్స్ లో ట్రైనింగ్ కలెక్టర్ గారికి వినతి ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ చింతగరువు గ్రామానికి చెందిన %ూచీవీ% ట్రైనింగ్ చేసిన వంతల సత్యవతికి ఆశ కార్యకర్త పోస్ట్ నియమించకుండా వేరే వాళ్ళకి నియమించారని, అదేవిధంగా జీకే వీధి మండలం సీలేరు గ్రామంలో నిబంధనాలకు వ్యతిరేకంగా బీసీ మహిళకు కమిటీ తీర్మానాలు ఇచ్చిందని,ఇంతకన్నా దుర్మార్గమైన చర్య ఇంకేం ఉండదని, అదేవిధంగా అనంతగిరి మండలం కరివేసి గ్రామంలో బోయిని గంగమ్మకు మరియు ఇంకో ఆమెకు ఊర్లోనే బ్రతకటం లేదని కమిటీ తీర్మానంతో వేరే వాళ్ళకి ఆశ పోస్టు నియమించారని, బోయిని గంగమ్మ అనే ఊరిలోనే బ్రతుకుతుండగా ఊర్లో బ్రతకటం లేదని తీర్మానం చేయటం చాలా దుర్మార్గమని, తప్పుడు కమిటీ తీర్మానాలతో ఆశ కార్యకర్తల పోస్టులు నియామకం జరిగిందని తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి వెంకట పడాల్, జె నాగేశ్వరరావు, కే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ వంపూరు గంగులయ్య ఆధ్వర్యంలో జి.మాడుగుల జనసేన కోర్ కమిటీ సమావేశం

### స్థానిక సంస్థల ఎన్నికలకు వ్యూహరచన



**స్టాఫ్ రిపోర్టర్,పాడేరు/గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 17:** అల్లూరి సీతారామరాజు జిల్లా, పాడేరు జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గం వారీగా జనసేన పార్టీ నిర్వహిస్తున్న కోర్ కమిటీ సమావేశాల భాగంగా శుక్రవారం జి.మాడుగుల మండల కోర్ కమిటీ సమావేశం జానపద కళలు మరియు సృజనాత్మకత అకాడమీ చైర్మన్ ,మరియు పార్టీ ఇంచార్జ్ డాక్టర్ వంపూరు. గంగులయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ గంగులయ్య కోర్ కమిటీ సభ్యులకు మార్గదర్శనం చేస్తూ జి.మాడుగుల మండలం పరిధిలోని పంచాయతీలు, ఎంపీటీసీ సెగ్మెంట్లు, జెడ్పీటీసీ స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ నాయకులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో పోటీకి సిద్ధమవుతున్న అభ్యర్థుల్లో గెలుపు అవకాశాలు ఉన్న వారిని గుర్తించి, బలమైన బృందాన్ని తయారు చేయాలని సూచించారు. మండల అధ్యక్షులు మసాద భీమన్న మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ విజయాన్ని సాధించేలా అభ్యర్థుల ఎంపికకు క్షేత్ర స్థాయి పరిశీలన చేసి తుది నివేదిక సమర్పిస్తామని తెలిపారు. డాక్టర్. వంపూరు గంగులయ్య మాట్లాడుతూ జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం ఈ నెల 28వ తేదీ నుంచి ప్రారంభం కానుందని, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నాయకులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జి.మాడుగుల మండల అధ్యక్షులు మసాద భీమన్న,పిఎసిఎస్ చైర్మన్ తల్లే త్రిమూర్తి, బూత్ కన్వీనర్ కొర్ర భాను ప్రసాద్, జల్లి బుజ్జిబాబు, సాగిన బాలకృష్ణ, బట్టి అంగదర్ రావు, కొరబు చరణ్, రెగం అప్పలకొండ బాబు, రీమేలి నర్సిబాబు, పాడేరు మండల అధ్యక్షులు నందోలి మురళీ కృష్ణ, అశోక్ తదితర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## హైవే బాధితుల సమస్య పరిష్కరించకే హైవే పనులు చేపట్టాలి





**లేదంటే ఉద్యమం చేస్తాం.**

**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 17:** ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నియోజకవర్గ పలు సమస్యలపై అధికారులు దృష్టికి - పాడేరు ఎమ్మెల్యే మత్స్యరాస విశ్వేశ్వర రాజు .

%చీన 516 జు% జాతీయ రహదారి విస్తరణలో బాగంగా కాఫీ తోటలు మరియు పంట భూములు కోల్పోతున్న రైతులకు పూర్తిగా నష్టపరిహారం చెల్లించకే రోడ్డు పనులు చేపట్టాలని ఈరోజు పాడేరు ఐటీడీఏలో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాడేరు శాసన సభ్యులు వైసీపీ అల్లూరి జిల్లా అధ్యక్షులు మత్స్యరాస విశ్వేశ్వర రాజు తో పాటు బాధితులు పెద్ద సంఖ్యలో హాజరై ఐటిడిఏ పిఓ ఇంచార్జ్ సబ్ కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్ తిరుమణి శ్రీ పూజ కి వినతిపత్రం అందజేశారు.

విశ్వేశ్వర రాజు అధికారులతో మాట్లాడుతూ ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటు దాని ఆధారంగానే ఆధారపడి సహజీవనం ఉంటూ కాఫీ తోటలు మరియు పంట భూములు రోడ్డు విస్తీర్ణంలో నష్టపోతున్న జీ.కే.వీధి మండలం. పెదవలస, రంపుల చాపరాతిపాలెం, మరియు జి.మాడుగుల మండలం వంజారి పంచాయితీ, వంజరి, ములకాయ పుట్టు, గెమ్మెలి పంచాయతీ వరిగెలపాలెం, కడగడ్డ, గ్రామాలకు చెందిన సుమారు 150 కుటుంబాలు నష్టపోతున్న రైతులకు నష్టపరిహారం చెల్లించకుండా రోడ్డు నిర్మాణాలు చేపడుతున్నారు, కావున అధికారులు తక్షణమే ప్రత్యేక చొరవ తీసుకొని బాధితులకు న్యాయం జరిపి రోడ్డు పనులు ప్రారంభించాలని కోరారు. లేని పక్షాన న్యాయం జరిగేంతవరకు పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## 15వ ఆర్థిక సంఘ నిధుల దుర్వినియోగంపై వినతిపత్రం!



**గూడెం కొత్తవీధి,పెన్ పవర్, అక్టోబర్ 17:**అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలం సంకాడ పంచాయతి పరిధిలో గత నెల విడుదలైన 15వ ఆర్థిక సంఘ నిధుల దుర్వినియోగం అయ్యాయి అంటూ జనసేన నాయకులు వినతిపత్రం సమర్పించారు. శుక్రవారం రాష్ట్ర జానపద కళలు మరియు సృజనాత్మక అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగయ్యకి, అలాగే జిల్లా కలెక్టరుకు ఈ వినతిపత్రంను సంకాడ పంచాయతి జనసేన అధ్యక్షులు ఊలం ఈశ్వర్‌రావు అందజేశారు. ఈ సందర్భంగా ఈశ్వర్‌రావు మాట్లాడుతూ "ప్రజల అభివృద్ధి కోసం కేటాయించిన నిధులు పారదర్శకంగా వినియోగించాలి. ప్రజల డబ్బు ఎవరి వ్యక్తిగత ప్రయోజనాలకు ఉపయోగపడకూడదు" అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ డైరెక్టర్ కిముడు కృష్ణమూర్తి, జనసేన నాయకులు ఇంటి రాజబాబు, అలాగే ఇతర స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## రాజ్యాంగంపై మంటలు మహాత్ముల ఆశయాలకు అవమానం!



- దక్షిణ వైసీపీ నాయకుల వినూత్న నిరసన
- విగ్రహాల వద్ద శుభ్రతా కార్యక్రమం, పూలమాలలతో నివాళి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 17 :**రాజ్యాంగాన్ని తునాతునకలు చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరుపై దక్షిణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మండిపడ్డారు. 27వ వార్డులో మా జీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసు పల్లి గణేష్ కుమార్ నేతృత్వంలో నిర్వహిం చిన వినూత్న నిరసన కార్యక్రమంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, బాబు జగజీవన్ రావు విగ్రహాలను శుభ్రపరచి, పూలమాలలతో ఘనంగా నివాళు లర్పించారు.

మహాత్ములారా మన్నించండి అంటూ ప్రారంభమైన ఈ కార్యక్రమం ప్రజల్లో చైతన్యం రేకెత్తించింది. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ,రాజ్యాంగం చెప్పిన సమానత్వం, న్యాయం, సంక్షేమం అనే మహా త్ముల ఆశయాలను కూటమి ప్రభుత్వం తూట్లు పొడుస్తోంది. నారా లోకేష్ చేతుల్లో రెడ్ బుక్ రాజ్యాంగం' నడుస్తోంది అని తీవ్రంగా విమర్శించారు.

జగన్మోహన్ రెడ్డి నిర్మించిన మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే కుట్ర జరుగుతోందని, విశాఖ భూ ములను బినామీలకు, పెద్ద కంపెనీలకు దారాద త్తం చేస్తూ పేదలకు గజం భూమి కూడా ఇవ్వ కుండా ప్రభుత్వం వ్యవహరిస్తోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

అంబేద్కర్ రాజ్యాంగం పేదల హక్కులను కాపాడేందుకేనని, ఆ హక్కులను కాలరాస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో దక్షిణ వైసీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని, మహాత్ముల విగ్రహాల వద్ద మౌన దీక్ష చేపట్టి నివాళులర్పించారు.

## పంచాయితీల్లో ఆదాయ వనరులను సృష్టించుకోవాలి

**సర్పంచ్ లకుఎంపీడీవో ప్రసాదరావు సూచన**




**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ 17:**
పంచాయితీలు స్వంత ఆదాయ వనరులు సృష్టించుకుంటే స్వయం పాలన, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం పెరుగుతుందని ఎంపీడీవో ప్రసాదరావు అన్నారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో డిప్యూటీ ఎంపీడీవో బాబూరావు, ఏవో బాలమురళికృష్ణతో కలిసి సర్పంచ్‌లు, కార్యదర్శులకు మొదటి రోజు శిక్షణ తరగతులు నిర్వహించారు. పంచాయతీలకు చెందిన ఆస్తులను గుర్తించాలన్నారు. పంచాయతీ వనరులను ఆర్థిక వనరులుగా మలుచుకోవాలని సర్పంచులకు ఎంపీడీవోసూచించారు.

## అంటబొంగులో డ్రైనేజీ నిర్మాణం ప్రారంభం

- గతంలో జెడ్పీ నిధులు 5 లక్షలతో 100 మీటర్లు నిర్మాణాన్ని గతంలో శంకుస్థాపన.
- సర్పంచ్ సీసా పార్వతి, ఎంపిటిసి కోడా నబ్బో.

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబర్ 17.**మండలంలో గల బరడ పంచాయతీ అంటబొంగు గ్రామంలో డ్రైనేజీ నిర్మాణానికి శుక్రవారం పనులు ప్రారంభించినట్లు పంచాయతీ సర్పంచ్ సీసా పార్వతి, ఎంపిటిసి కోడా నబ్బో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గతంలో జిల్లా పరిషత్ నిధులు 5 లక్షల రూపాయలుతో 100 మీటర్ల డ్రైనేజీ నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, దానికి సంబంధించి శుక్రవారం పనులు ప్రారంభించమన్నారు. వర్షాకాలం నేపథ్యంలో ఆలస్యమైందని, ఐదు రోజుల్లో పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ నేపథ్యంలో జెడ్పి నిధులు కేటాయించిన జిల్లా చైర్పర్సన్ కు గ్రామస్తుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు. గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటు చేయడం పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సీసా బాలరాజు, విక్రమ్, గ్రామస్తులు కోడా గురు, త్రినాధ్, వాసుదేవ్, సొన్ను, రామారావు, బుధు తదితరులు పాల్గొన్నారు



## అపార్ట్ మెంట్ వద్దనుకుంటున్నారోచ్

**హైదరాబాద్, అక్టోబరు 17, పెన్ పవర్:** కాస్త దూరంగా పోయి అయినా ఇండిపెండెంట్ ఇళ్లే కొనాలనుకునేవారు చాలా మంది ఉన్నారు. అలాంటి వారి కోసం హయత్ నగర్ హాట్ ఫేవరేట్ గా మారింది. చిన్న బిల్డర్లు 100 చదరపు గజం నుంచి 300 చదరపు గజాల వరకు ఇళ్లను నిర్మిస్తున్నారు, ధరలు ?45 లక్షల నుంచి ?1 కోటి వరకు చెబుతున్నారు. హయత్‌నగర్ చుట్టూ రెసిడెన్షియల్ ప్లాట్లు ఇంకా అందుబాటులో ధరల్లోనే ఉన్నాయి, ముఖ్యంగా ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో చదరపు గజానికి ?35,000 నుంచి ?50,000 వరకు. పెద్ద అంబర్‌పేట్‌లో ?32,000 నుంచి ?54,000 వరకు, పసుమాముల , తట్టి అన్నారంలో ?42,000 నుంచి ?60,000 వరకు ధరలు ఉన్నట్లుగా రియల్ ఎస్టేట్ బ్రోకర్లు చెబుతున్నారు.హయత్‌నగర్ సమీపంలో భూమి ధరలు ఇతర ప్రాంతాలతో పోలిస్తే తక్కువగా ఉన్నాయి. ఔటర్ రింగ్ రోడ్ సమీపంలో ఎకరానికి ?3-4.5 కోట్లు, కొంచెం లోపల ?2-3 కోట్లు. రియల్ ఎస్టేట్ నిపుణులు, రీజియనల్ రింగ్ రోడ్ మరియు రింగ్ రైల్ వంటి అవసర సదుపాయాలు మొదలైన తర్వాత భూమి మరియు రెసిడెన్షియల్ ప్లాట్ ధరలు గణనీయంగా పెరుగుతాయని అంచనా వేస్తున్నారు. అపార్టుమెంట్లు కూడా విరివిగా నిర్మిస్తున్నారు. చదరపు అడుగుకు ?3,400 నుంచి ?4,200 వరకు. డబుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: ?45 లక్షల నుంచి ?52 లక్షలు. ట్రిపుల్ బెడ్‌రూమ్ ఫ్లాట్: ?55 లక్షల నుంచి ?65 లక్షలు. రామోజీ ఫిల్మ్ సిటీ చుట్టూ కొన్ని డెవలపర్లు విల్లాలు నిర్మిస్తున్నారు. హయత్‌నగర్‌కు ఔటర్ రింగ్ రోడ్, విజయవాడ జాతీయ రహదారి ద్వారా మెరుగైన కనెక్టివిటీ ఉంది. సమీపంలో రామోజీ ఫిల్మ్ సిటీ, సంఘి టెంపుల్, మౌంట్ ఓపెరా వంటి ఆకర్షణలు ఉన్నాయి. ఇంజనీరింగ్ , ఫార్మా కాలేజీలు ఉన్నాయి. రీజినల్ రింగ్ రోడ్ , రీజియనల్ రింగ్ రైల్ ప్రాజెక్టులు హయత్‌నగర్‌ను మరింత అభివృద్ధి చేస్తాయి. హయత్‌నగర్‌లో చాలా మంది కొనుగోలుదారులు ప్రాపర్టీలను ఇన్వెస్ట్‌మెంట్ పరంగా కొంటున్నారు.

## డోర్నకల్- గద్వాల కొత్త రైల్వే లైన్ కు సర్వే పూర్తి.

**హైదరాబాద్ పెన్ పవర్:** సికింద్రాబాద్ డివిజన్లోని డోర్నకల్ , హైదరాబాద్ డివిజన్ లోని శ్రీరామ్ నగర్ మధ్య కొత్త లైన్ కు సంబంధించిన సర్వే పూర్తయినట్లు ఎమ్మెల్యే మేఘారెడ్డి తెలిపారు.దీని ద్వారా గ్రీన్ ఫీల్డ్ ప్రాజెక్ట్ సింగరేణి కాలరీస్ నుండి థర్మల్ విద్యుత్ ప్లాంట్లకు ముడి పదార్థాల సరఫరాకు ఈ లైను ఎంతో ఉపయోగపడుతుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. డోర్నకల్ స్టేషన్ సికింద్రాబాద్ విజయవాడ లైన్ మరియు మఠ్రిపేట్ దక్షిణ మధ్య రైల్వే లో సూర్యాపేట, నల్గొండ, కల్వకుర్తి, నాగర్ కర్నూల్, వనపర్తి, సికింద్రాబాద్, డోనా9 సమీపంలోని శ్రీరామ్నగర్ స్టేషన్ వరకు రైల్వే సేవలు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ రైలు మార్గం యొక్క సుమారు పొడవు 304 కిలోమీటర్లు ఉండబోతున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఈ నిర్మాణం పూర్తి సమయం సుమారు ఐదు సంవత్సరాలు పట్టవచ్చునని ఆయన తెలిపారు.ఈ లైన్ ప్రాంతీయ ప్రాంతాలను చేస్తూ తెలంగాణలోని నైరుతి భాగాన్ని ఈశాన్య ప్రాంతాలను అనుసంధించడంతో తెలంగాణ ప్రాంతంలో సామాజిక ఆర్థిక అభివృద్ధిని కూడా మెరుగుపడుతుందన్నారుఈ లైన్ సింగరేణి కాలరీస్ ల నుండి కర్ణాటకలోని విద్యుత్ ప్లాంట్లకు, రాయచూర్ టిపిఎస్ ఎమ్మారైస్ టిపిఎస్ లకు మధ్య దూరాన్ని తగ్గిస్తుందన్నారు. వనపర్తి పట్టణ గుండా వెళ్లే ఈ రైలు మార్గం ద్వారా ఈ ప్రాంతం సైతం అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే తెలిపారు.

## ఆశా కార్యకర్తల పోస్టులు నియామకం తక్షణమే రద్దు చేయాలి.

**హైదరాబాద్ పెన్ పవర్:** ఆశ కార్యకర్త పోస్టులు నియామకంలో తప్పుడు కమిటీ తీర్మానాలతో నియామకాలు జరిగింది. తక్షణమే రద్దు చేయాలని, ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ: ఆశా కార్యకర్తల పోస్టుల నియామకంలో ఆయా పంచాయితీల పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, డాక్టర్లు కమిటీ తీర్మానాలను ఆమోదిస్తూ ఆశా కార్యకర్తల నియాకలు జరిగిందని, అది తప్పుడు కమిటీ తీర్మానాలని తక్షణమే రద్దు చేయాలి ఈరోజు గ్రీవెన్స్ లో ట్రైనింగ్ కలెక్టర్ గారికి వినతి ఇవ్వడం జరిగింది.

అదేవిధంగా పెదబయలు మండలం గిన్నెలకోట పంచాయతీ చింతగరువు గ్రామానికి చెందిన %ూచీవీ% ట్రైనింగ్ చేసిన వంతల సత్యవతికి ఆశ కార్యకర్త పోస్ట్ నియమించకుండా వేరే వాళ్ళకి నియమించారని, అదేవిధంగా జీకే వీధి మండలం సీలేరు గ్రామంలో నిబంధనాలకు వ్యతిరేకంగా బీసీ మహిళకు కమిటీ తీర్మానాలు ఇచ్చిందని,ఇంతకన్నా దుర్మార్గమైన చర్య ఇంకేం ఉండదని, అదేవిధంగా అనంతగిరి మండలం కరివేసి గ్రామంలో బోయిని గంగమ్మకు మరియు ఇంకో ఆమెకు ఊర్లోనే బ్రతకటం లేదని కమిటీ తీర్మానంతో వేరే వాళ్ళకి ఆశ పోస్టు నియమించారని, బోయిని గంగమ్మ అనే ఊరిలోనే బ్రతుకుతుండగా ఊర్లో బ్రతకటం లేదని తీర్మానం చేయటం చాలా దుర్మార్గమని, తప్పుడు కమిటీ తీర్మానాలతో ఆశ కార్యకర్తల పోస్టులు నియామకం జరిగిందని తక్షణమే విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకొని కొత్త నోటిఫికేషన్ విడుదల చేయాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి వెంకట పడాల్, జె నాగేశ్వరరావు, కే బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిసి ల బందుకు తెలంగాణ రాష్ట్రీయ జనతాదళ్ సంపూర్ణ మద్దతు

తెలంగాణ రాష్ట్రీయ జనతాదళ్ రాష్ట్ర అధ్యక్షులు శోభ యాదవ్

**హైదరాబాద్ పెన్ పవర్:** హైదరాబాద్ అక్టోబర్ 17చట్ట సబల్లో బిసిలకు 42% రిజర్వేషన్ లు కల్పించాలని, వీటిపై రాష్ట్ర హైకోర్ట్ ఇచ్చిన స్టె కు వ్యతిరేకంగా బిసి సంఘాల జేఏసి అక్టోబర్ 18న ఇచ్చిన రాష్ట్రవ్యాప్త బంద్‌కు తెలంగాణ రాష్ట్రీయ జనతాదళ్ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు శోభ యాదవ్ తెలిపారు. అక్టోబర్ 18న జరుగబోయే రాష్ట్రవ్యాప్త బంద్‌కు బీసీలందరూ పాల్గొని విజయవంతం చేయాలని శోభ యాదవ్ పిలుపు నిచ్చారు.ఈ బంద్ బీసీ సమాజ హక్కుల కోసం, సమాన అవకాశాల కోసం, మరియు 42% రిజర్వేషన్ సాధన కోసం జరుగుతోంది.ఈ బంద్ విజయవంతం కావడానికి అన్ని వర్గాల ప్రజలు, అన్ని కుల సంఘాల ప్రతినిధులు, ఎంప్లాయిస్ యూనియన్లు, కార్మిక సంఘాలు, యువజనులు మరియు మహిళలు ఐక్యంగా ముందుకు రావాలన్నారు.మన హక్కుల కోసం జరిగే ఈ ఉద్యమం సామాజిక న్యాయం, సమానత్వం, మరియు బీసీ సశక్తీకరణకు ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుంది. 42% రిజర్వేషన్ %-% మన హక్కు, మన గౌరవం! అన్నారు.

## ఎంత ఉన్నా మానవాళికి కావలసింది శాంతి సంపద మాత్రమే

మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్

**హైదరాబాద్ పెన్ పవర్:** :బీకొంపల్లిలో శృంగేరి పీఠం జగద్గురువులు శ్రీ శ్రీ శ్రీ విధుశేఖర భారతి స్వామి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్మ విజయ యాత్రలో మల్కాజ్గిరి ఎంపి ఈటల రాజేందర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు మీ యాత్రను ప్రారంభించారు.దేశ ప్రజానీకంలో ఆధ్యాత్మిక చింతన పెంచేందుకు, ప్రజలకు మనశ్శాంతిని కలిగించాలని మీరు చేస్తున్న ఈ కర్తవ్యం సంపూర్ణంగా నెరవేరాలని నేను మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను.సంపద ఎంత ఉన్నా మానవాళికి కావలసింది శాంతి.సంపద మాత్రమే శాంతిని, సుఖాన్ని ఇవ్వలేదని ప్రజలకర్థం అయ్యింది. ప్రపంచ మానవాళికి దిక్సూచి మన భారతదేశం, మన సనాతన ధర్మం.ఈ సనాతన ధర్మం గొప్పతనాన్ని.. సర్వేజనా సుఖినోభవంతు అనే సిద్ధాంతాన్ని మరొకసారి ప్రపంచానికి చాటి చెప్పడం సంతోషం.ఒకనాడు శంకరాచార్యులు ప్రవచించినటువంటి ఆధ్యాత్మిక చింతన మరోసారి గుర్తుచేస్తూ.. ప్రపంచానికి విశ్వగురు స్థానంలో భారతదేశాన్ని ఉంచేందుకు మీరు చేస్తున్న ప్రయత్నానికి ధన్యవాదాలు.

# మళ్లీ కరీంనగర్ లో వర్గపోరు






**కరీంనగర్, అక్టోబరు 17, పెన్ పవర్:**
కరీంనగర్‌లో కాషాయ కుంపటి %-% బండి వర్సెస్ ఈటల వర్గపోరు మళ్లీ రగిలింది.హుజురాబాద్ నియోజకవర్గం చుట్టూ కాషాయ రగడ స్థానిక ఎన్నికల్లో బీఫాం ఇష్యూనే రచ్చకు కారణమా..? గతంలో బండిపై పరోక్షంగా ఈటల ఘాటు వ్యాఖ్యలు హుజురాబాద్‌లో ప్రెస్‌మీట్ తర్వాత రాజుకున్న మంటలు తెలంగాణ బీజేపీలో కీలక నేతల మధ్య ఆధిపత్య పోరు మళ్లీ రగులుకుంది. కేంద్ర మంత్రి బండి సంజయ్ వర్గం.. ఎంపీ ఈటల రాజేందర్ మధ్య విభేదాలు మరోమారు బయటపడ్డాయి. హుజురాబాద్ పార్టీ నేతల విషయంపై మొదలైన వివాదం రోజురోజుకూ మరింత ముదురుతోంది. హుజురాబాద్‌లో ఆధిపత్యాన్ని నిరూపించుకునే ప్రయత్నంలో ఈటల మాటాల తూటాలు పేలుస్తుంటే.. బండి వర్గం అంతే ధీటుగా కౌంటర్ అటాక్ చేస్తోంది. గతంలోనూ ఈటల, బండి మధ్య పేర్లు ప్రస్తావించకుండా డైలాగ్ వార్ నడిచింది. ఓవైపు రిజర్వేషన్ల పంచాయితీ తేలక.. స్థానిక ఎన్నికలు వాయిదా పడగా.. బండి వర్సెస్ ఈటల వర్గాల తాజా పంచాయితీ పొలిటికల్ హీట్ పెంచుతోంది. ఇంతకీ ఆ రెండు వర్గాల మధ్య తాజా పొలిటికల్ పంచ్‌లకు రీజనేంటి.. నిన్న, మొన్నటి వరకు స్దానికంగా ఉండే నాయకుల్లో కనిపించిన విభేదాలు ఇప్పుడు నేరుగా ముఖ్య నాయకుల మాటలతో మరింత రంజుగా మారిపోయాయా..? తాజా పరిణామాలు పరిశీలిస్తే అవుననే సమాధానం వస్తోందంటున్నారు రాజకీయ విశ్లేషకులు. స్దానిక సంస్దల ఎన్నికల నేపథ్యంలో హుజూరాబాద్ నియోజవర్గంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల సుడిగాలి పర్యటనలు చేస్తున్నారు. ఇన్నేళ్లుగా హుజూరాబాద్ వైపు కన్నెత్తి చూడని ఈటల రాజేందర్.. ఈమధ్య ఉన్నట్టుండీ రావడం.. అందులోనూ బీజేపీ శ్రేణులను, తన అనుచరులను ప్రేమగా పలకరించడం హాట్‌టాపిక్‌గా మారింది. ఈటల హుజురాబాద్ నుంచి మల్కాజిగిరి మకాం మార్చడంతో.. ఆయన ఫాలోయర్స్.. అయోమయంలో పడ్డారు. కారు దిగిన ఆయన కమలదళంలో చేరడంతో.. అప్పటి వరకు ఉన్న అనుచరులకు బీజేపీలో అంతగా ప్రాధాన్యత లేదన్న వాదన లేకపోలేదు. ఈటల మల్కాజిగిరి నుంచి ఎంపీగా గెలిచారు సరే.. మా సంగతేంటంటూ ఆయన అనుచరులు ఆవేదన చెందుతున్నారట. ఈటల హుజూరాబాద్ రారు.. ఇక్కడి బీజేపీ నాయకులు తమను కలుపుకునిపోరు.. అంటూ వాపోతున్నారట. ఈ నేపథ్యంలో తనను నమ్ముకున్న కేడర్‌కు భరోసా ఇచ్చేందుకు ఈటల తాజాగా హుజురాబాద్ బాట పట్టారు. వరుస పర్యటనలు చేస్తూ అనుచరులకు నేనున్నానంటూ అభయం ఇస్తున్నారు.. తన అనుచరులకు భరోసా ఇవ్వడం అంతా బాగానే ఉన్నా.. స్థానిక సంస్థల ఎన్నికల్లో హుజూరాబాద్ బీజేపీ అభ్యర్థులకు బీఫామ్స్ నేనే ఇస్తానంటూ ఈటల చేసిన కామెంట్ ఇప్పుడు అగ్గికి ఆజ్యం పోసినట్టయ్యిందన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. అసలే బండి సంజయ్, ఈటల రాజేందర్ మధ్య కోల్డ్ వార్ కంటిన్యూ అవుతోందన్న ప్రచారం ఉంది. అలాంటిది ఇప్పుడు ఏకంగా బండి సంజయ్ ప్రాతినిధ్యం వహిస్తున్న లోక్‌సభ సెగ్మెంట్‌కే వచ్చి.. కరీంనగర్ పార్లమెంట్‌లోఉండే హుజూరాబాద్‌లో పార్టీ బీఫామ్స్ నేనే ఇస్తానంటూ ఈటల అనడం రచ్చగా మారిపోయిందట. పైగా ఆ మాటలన్న ఈటలను.. బండి సంజయ్ ఈపాటికే సర్వే చేయించారు కదా.. అని జర్నలిస్టులు అడిగితే..” నేనిక్కడ ఇరవై ఐదేళ్ల నుంచి లీడర్‌ని..” అంటూ బండికి తన మార్క్ కౌంటర్ వేశారు. ఈ వ్యాఖ్యలే ఇప్పుడు కరీంనగర్ బీజేపీలో కొత్త పంచాయితీకి తెరలేపిందన్న చర్చ జోరందుకుంది ఈటల కామెంట్స్‌కు బండి సంజయ్ వర్గం నుంచి కౌంటర్ అటాక్ కూడా వచ్చిందట.”బీఫాంలు ఇచ్చేది వ్యక్తులు కాదు.. బీజేపీ అధిష్టానం” అని స్పష్టం చేస్తోందట బండి వర్గం. గ్రూపులు కట్టి, వర్గాలు విడిపోయేవారి మాట వినే సాంప్రదాయం బీజేపీలో లేదంటూ కూడా కుండబద్దలు కొట్టారు. నిజానికి హై కోర్ట్ స్టేతో స్థానిక సంస్థల ఎన్నికలు ఆగిపోయాయి. ఆ తరవాత హుజురబాద్‌లో ఈటల చేసిన ఈ వ్యాఖ్యలు ఇలా దుమారం రేపుతున్నాయి. అంతా సిద్దమైనప్పటికీ.. ఎన్నికలు ఆగిపోవడంతో స్దానిక నాయకులు తలలు పట్టుకుంటున్నారు. ఈ క్రమంలో తాజాగా బండి వర్సెస్ ఈటల వర్గాల పంచాయితీ.. కరీంనగర్ జిల్లాలో కొత్త పొలిటికల్ హీట్ పెంచిందటవచ్చే ఎన్నికల్లో ఎవరు గెలుస్తారో.. ఎవరు ఓడుతారో..? అనే అంశం కంటే .. ఈటల వర్గానికి బీఫాములు వస్తాయా..? లేదంటే బండి సంజయ్ వర్గానికి దక్కుతాయా..? అనే ఆసక్తికర చర్చ మొదలైంది. ఎన్నికల హడావుడికి ప్రస్తుతం బ్రేక్ పడినప్పటికీ, ఈ రెండు వర్గాల మధ్య మొదలైన రగడ.. మరింత హీట్ పెంచుతోందట. మరి హుజూరాబాద్‌లో బీజేపీ టికెట్లు తమ వారికి ఇప్పించుకుని ఈటల పైచేయి సాధిస్తారా..? లేదంటే పార్టీ కోసం పని చేసినవారికి టికెట్లు అంటూ చెబుతున్న సంజయ్ వర్గం.. పైచేయి సాధిస్తుందా..? అనేది చూడాలి. అసలు స్థానిక సంస్థల ఎన్నికల కంటే బండి వర్సెస్ ఈటల వర్గాల అంశమే ఇప్పుడు కరీంనగర్ జిల్లాలో హాట్ టాపిక్‌గా మారిందట.

# నెగిటివ్ ప్రచారమే అస్త్రం

**హైదరాబాద్, అక్టోబరు 17, పెన్ పవర్:**
హైదరాబాద్‌లోని ప్రతిష్ఠాత్మక నియోజకవర్గం జూబ్లీహిల్స్‌లో ఉపఎన్నిక బరిలో ప్రధాన పార్టీలన్నీ తమ శక్తిని ప్రదర్శిస్తున్నాయి. నవంబర్ 11న జరగనున్న పోలింగ్ దేశవ్యాప్తంగా దృష్టిని ఆకర్షిస్తోంది. ఇప్పటివరకు మూడురోజుల్లోనే 33 నామినేషన్లు దాఖలు కావడం ఎన్నికల వేడిని స్పష్టంగా చూపిస్తోంది.జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం. మాగంటి గోపీనాథ్ మరణంతో ఎన్నిక వచ్చింది. ఈసారి బీఆర్ఎస్ మాగంటి సునీతను బరిలో దించింది. అందరికన్నా ముందే అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలో ముందు ఉంది. పార్టీలో కీలక నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఆమె తరఫున బహిరంగ సభల్లో పాల్గొంటున్నారు. బీఆర్ఎస్ ప్రధాన వ్యూహం.. ‘స్థిరత్వం, స్థానిక అభివృద్ధి‘ అనే అంశాలపై ప్రజల్లో నమ్మకం కల్పించడం. అదే సమయంలో నకిలీ ఓట్ల వ్యవహారంపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేసి రాజకీయ అజెండాను మలచిందిమాజీ ఎంఐఎం అభ్యర్థి నవీన్ యాదవ్ ఇప్పుడు కాంగ్రెస్ తరఫున బరిలో దిగుతున్నారు. నియోజకవర్గంలో యువత, బీసీ వర్గాలపై పెద్దగా దృష్టి పెట్టిన ఆయనకు రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరరావు, వివేక్ బలమైన మద్దతు అందిస్తున్నారు. కాంగ్రెస్ వ్యూహం సులభం.. “భారాస పాలనలో అసమానతలు, అవినీతి, నిరుద్యోగం” అనే అంశాలను ప్రజల ముందుంచి స్వరూప మార్పు అవసరమని ప్రజా ప్రచారం.భారతీయ జనతా పార్టీ నుంచి లంకల దీపక్ మళ్లీ తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. గత ఎన్నికల్లో ఓటమి ఎదురైనా, ఈసారి జాతీయ నాయకత్వం మద్దతుతో ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు.భాజపా వ్యూహం.. ‘రెండు పార్టీల దుర్వినియోగం మధ్య శుభ్రపాలన ప్రత్యామ్నాయం‘ అనే కథనంపై ఆధారపడి ఉంది. కేంద్రమంత్రులు రాబోయే రోజుల్లో ప్రచార బరిలోకి దిగనున్నట్టు సమాచారం.రీజనల్ రింగ్ రోడ్ నిర్వాసితులు, నిరుద్యోగులు, బీసీ రిజర్వేషన్ ఉద్యమకారులు కూడా నామినేషన్లు వేసేందుకు సిద్ధమవుతున్నారు. వీరి దాఖలాలు అధికార పక్షాలపై ఒత్తిడి పెంచే అవకాశం ఉంది. ప్రజాస్వామ్య హక్కుల ప్రాతిపదికన వీరి ప్రయత్నం ఈ ఎన్నికను మరింత ఉత్కంఠభరితంగా మార్చుతోంది.కాంగ్రెస్ నకిలీ ఓట్లతో గెలవాలని చూస్తోందని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఆ ఓట్లు గత ప్రభుత్వ కాలంలో బీఆర్ఎస్ చేర్చినవే అని కాంగ్రెస్ తిప్పి కొడుతోంది. ఇక బీజేపీ రెండు పార్టీలు ప్రజలను మోసం చేశాయని ఆరోపిస్తోంది. ఈ మాటల యుద్ధం ప్రస్తుతానికి ప్రజల దృష్టిని ఆకర్షిస్తోంది. సోషల్ మీడియాలో నాయకుల ప్రత్యుత్తరాలు, రోడ్‌షోల్లో హెూరెత్తే నినాదాలు ఎన్నిక వాతావరణాన్ని మరింత వేడెక్కిస్తున్నాయి.జూబ్లీహిల్స్ ఓటర్ల మద్దతు, కుల సమీకరణలు, అభివృద్ధి అభ్యర్థి గెలుపులో నిర్ణయాత్మకమవుతాయి. బీఆర్ఎస్ సానుభూతి వ్యూహం ముందుకు రావడంతో, కాంగ్రెస్, భాజపా ఆధిపత్యం సాధించడానికి ప్రబల ప్రయత్నాలు చేస్తున్నాయి. ఈ ఉపఎన్నిక కేవలం ఒక స్థానిక పోరు కాదు %-% ఇది హైదరాబాద్ నగర రాజకీయ దిశను నిర్ణయించే పరీక్ష. మూడు ప్రధాన పార్టీలకు ఇది ప్రతిష్ఠాత్మక సమరం, ప్రజలకైతే అభివృద్ధి, విశ్వసనీయతకు పరీక్ష.

# బస్తీలను బాగుపరిచింది కె.సి.ఆర్.

- ముస్లీం మైనారిటీలు బి.ఆర్.ఎస్ పక్షం.
- పిలిస్తే పలికిన నాయకుడు దివంగత మాగంటి.గోపీనాథ్.
- సింగిరెడ్డి.నిరంజన్ రెడ్డి .మాజీ మంత్రి

**హైదరాబాద్ పెన్ పవర్:** జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో మాగంటి.సునీత గెలుపు కోసం మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఈరోజు రహ్మత్ నగర్ డివిజన్ బూతు నం.156,157 విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లిహిల్స్ నియోజకవర్గాన్ని మాగంటి.గోపీనాథ్ ఎంతో అభివృద్ధి చేశారని రోడ్లు,డ్రైనేజీలు,బస్తీ దవాఖానలు,బస్తీలలో నివసిస్తున్న పేద ప్రజలకు పట్టాలు ఇప్పించి ప్రజల గుండెల్లో నిలిచారని ప్రజలు నిండు మనసుతో సునితమ్మను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు.ముస్లిం మైనారిటీ సోదరులకు కె.సి.ఆర్ డబల్ బెడ్ రూమ్స్,సాధిఖా నాలు,షాది ముబారక్,విదేశ విద్య బరోసా,రంజాన్ తోఫా ఇచ్చారని మైనారిటీ వర్గాలంతా కె.సి.ఆర్ వైపు స్పష్టతతో ఉన్నారని కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంగా ఉన్నారని నిరంజన్ రెడ్డి అన్నారు. చిరు వ్యాపారులను, మహిళలను మాజీమంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కలసి కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. మాగంటి సునితమ్మ ఉప ఎన్నికల్లో విజయ కేతనం ఎగరేస్తారని ఆయన ధీమా వ్యక్తం చేశారు.నిరంజన్ రెడ్డి వెంట గట్టు యాదవ్,వెంకటేశ్వర రెడ్డి,నందిమల్ల.అశోక్,బోర్ల.భీమన్న,మధుసూదన్ రెడ్డి,దేవర్ల.నరసింహ, నవీన్ రెడ్డి,నాగమ్మ,చిట్యాల.రాము, జోహెబ్ హుస్సేన్, సునీల్ వాల్మీకి, నిరంజన్ రెడ్డి,వెంకటేశ్వర రెడ్డి,రెవెల్లి.శ్రీనివాస్ రెడ్డి,చెన్నారం.మధుసూదన్ రెడ్డి,లాలూ పాతపల్లి గోవిందు నాయుడు, స్థానిక నాయకులు ఉన్నారు.



# స్పెషల్ బ్రాంచ్ నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన సీపీ గౌష్ ఆలం

**హైదరాబాద్ పెన్ పవర్:** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం స్పెషల్ బ్రాంచ్ ఎస్ బి, కార్యాలయం యొక్క నూతన భవనాన్ని అధికారికంగా ప్రారంభించారు.ఇంతకుముందు పోలీస్ కమీషనర్ నివాసం పైన ఉన్న స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని, పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లోని అమరవీరుల స్మారక భవనంలోకి తరలించారు. ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం పూజా కార్యక్రమాలు నిర్వహించి, నూతన కార్యాలయాన్ని లాంఛనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా సీపీ గౌష్ ఆలం మాట్లాడుతూ. నూతన భవనం ద్వారా స్పెషల్ బ్రాంచ్ సిబ్బందికి మెరుగైన వాతావరణం లభిస్తుందని, వారు మరింత సమర్థవంతంగా సేవలు అందించగలరని ఆశాభావం వ్యక్తం చేశారు. స్పెషల్ బ్రాంచ్ సేవలు పోలీస్ వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తాయని, శాంతిభద్రతల పరిరక్షణకు వారి సహకారం ఎంతో ముఖ్యమని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. నూతన భవనంలోకి మారిన స్పెషల్ బ్రాంచ్ కార్యాలయం సేవలను సీపీ అధికారికంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ వెంకటరమణ, ఏసీపీలు శ్రీనివాస్, వెంకటస్వామి , విజయకుమార్, మాధవి, యాదగిరిస్వామి,వాసాల సతీష్ , శ్రీనివాస్ లతో పాటు ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, శ్రీనివాస్ లతో పాటు ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు



**న్యూఢిల్లీ, అక్టోబరు 17, పెన్ పవర్:** అమెరికా అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు చేపట్టాక.. ఆయన తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రపంచ దేశాలన్నీ అమెరికాకే వ్యతిరేకంగా మారుతున్నాయి. మరోవైపు అన్నీ తమకే కావాలన్న స్వార్థంతో ట్రంప్ ప్రపంచ దేశాలపై సుంకాల మోత మోగిస్తున్నారు. ప్రపంచంలో అరుదుగా లభించే ఎర్త్ మినరల్స్‌లో ఆధిపత్యం చెలాయిస్తున్న చైనాకు చెక్ పెట్టేందుకు వ్యూహాత్మకంగా పావులు కదువుపుతున్నారు. చైనాపై భారీగా సుంకాలు విధిస్తున్నారు. దీంతో చైనా కూడా ఎక్కడా తగ్గడం లేదు. అగ్రరాజ్యానికే సవాల్ విసురుతోంది. తాజాగా తీసుకున్న నిర్ణయంతో అమెరికా మిలిటరీ టెక్నాలజీకే ఎసరు వచ్చేలా ఉంది. చెనా తాజాగా రేర్ ఎర్త్ ఎగుమతులపై నియంత్రణలు కఠినం చేసింది. ఈ లోహాలే ఆధునిక మిలిటరీ, సెమీకండక్టర్, గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీలకు ప్రాణాధారం. అమెరికా, యూరప్, జపాన్ వంటి దేశాలు ఇప్పటి వరకు ఇవి ఎక్కువగా చైనాపై ఆధారపడ్డాయి. ఇప్పుడు బీజింగ్ పట్టుబిగించడంతో ఆ ఆధార వ్యవస్థే కదిలిపోయింది.రేర్ ఎర్త్ మెటల్స్‌లో నియోడియమియం, ప్రాసియోడియమియం, డిస్ప్రోస్యియం వంటి లోహాలు ప్రధానమైనవి. వీటితో జెట్ ఇంజిన్లు, క్షిపణి నియంత్రణ వ్యవస్థలు, రాడార్ సెన్సర్లు, మొబైల్ ఫోన్లు నిర్మించబడతాయి. ప్రపంచంలోని సుమారు 70% సరఫరా చైనాకు చెందిన గనుల నుంచే వస్తుంది. ఒక గనిలో ఉత్పత్తిని తగ్గించినా ప్రపంచ మార్కెట్లో ధరలు క్షణాల్లో పెరుగుతాయి.టెక్నాలజీ ఆధిపత్యం కోసం ప్రతిదశలో చైనాకు సవాలు విసిరిన అమెరికా ఇప్పుడు రేర్ ఎర్త్ సరఫరాలో బంధింపబడిన స్థితిలో ఉంది. మిలిటరీ సాధనాలు, జాతీయ రక్షణ పరిశ్రమల ఉత్పత్తి ఆలస్యమవుతోంది. టెక్ కంపెనీలు ప్రత్యామ్నాయ మూలాలు కనుగొనడానికి ప్రయత్నిస్తున్నాయి. కాని తక్షణ పరిష్కారం లేదు. దీంతో వాషింగ్టన్ మళ్లీ భారత్ వంటి మిత్రదేశాల సహకారం కోసం చూస్తోంది.అమెరికా గతంలో వాణిజ్య టారిఫ్‌లతో భారత ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి తెచ్చింది. ఇప్పుడు ఆర్థిక పరిస్థితులు మారడంతో భారత్ సహకారం తప్పనిసరైంది. భారత్‌లోని ఆంధ్రప్రదేశ్, ఒడిశా, రాజస్థాన్‌లలో రేర్ ఎర్త్ ఖనిజ వనరులను అభివృద్ధి చేసే దిశగా ముందుకువెళ్తోంది. ఇది భారత్‌కు ద్విగుణ ప్రయోజనం. ఒకటి వ్యూహాత్మక చర్చల్లో ప్రాధాన్యం పెరగడం. రెండోది అంతర్జాతీయ పెట్టుబడులు ఆకర్షించగలగడం.చైనా "టెక్నాలజీ ఆయుధం"గా రేర్ ఎర్త్‌ను ఉపయోగించడం ప్రారంభించింది. దీంతో అమెరికా, యూరప్ తమ పరిశ్రమల్లో కొరతను ఎదుర్కొంటున్నాయి. గ్రీన్ ఎనర్జీ (ఇవి వాడే బ్యాటరీలు, టర్బైన్‌లు) ప్రాజెక్టులు మందగిస్తున్నాయి. టెక్ మార్కెట్లలో అనిశ్చితి పెరిగింది. ఈ పరిణామాలు చైనా "సైలెంట్ వెపన్" ప్రభావాన్ని మరోసారి నిరూపిస్తున్నాయి.రేర్ ఎర్త్ యుద్ధం కేవలం మినరల్ సప్లై పోరు కాదు.. ఇది భవిష్యత్తు టెక్నాలజీ ఆధిపత్యంపై పోరాటం. చైనా ఒకే నిర్ణయంతో ప్రపంచ సరఫరా గొలుసును కుదిపేసింది. భారత్ వంటి దేశాలు ఇప్పుడు వ్యూహాత్మకంగా కొత్త అవకాశాల సరిహద్దులో నిలిచాయి.

# కొండా పదవికి ఎసరు



**హైదరాబాద్, అక్టోబరు 17, పెన్ పవర్:** కొండా సురేఖ మంత్రిపదవికి ఎసరు వచ్చింది. ఆమెను తప్పించేందుకు రంగం సిద్ధమైనట్టు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ముఖ్యమంత్రి, మంత్రులపై ఆమె కుమార్తె చేసిన వ్యాఖ్యలతోపాటు కొండ సురేఖ కూడా సన్నిహితుల వద్ద ఇలాంటి కామెంట్స్ చేసినట్టు తెలుస్తోంది. అంతే కాకుండా మొదటి నుంచి ఆమె వివాదాల్లో ఇరుక్కోవడం తర్వాత ప్రభుత్వం వాటిని సమర్థించుకోవడం సాధారణంగా మారింది. ఇప్పటి వరకు ఎక్కువ వివాదాల్లో ఇరుక్కున్న మంత్రిగా కొండా సురేఖ పేరు పొందారు. కేటీఆర్, నాగార్జున ఫ్యామిలీ ఇష్యూలపై మాట్లాడటం, తర్వాత ఓ ప్రైవేటు పార్టీలో మందు గురించి మాట్లాడటం, తోటి మంత్రులతో గిల్లికజ్జాలు, ఇలా వివిధ రకాలైన వివాదాల్లో ఇరుకుంటూ వస్తున్నారు. ఇప్పుడు వెలుగు చూసిన వివాదం మరింత రచ్చకెక్కింది. ఎకంగా ఓ కంపెనీ ప్రతినిధులను గన్‌తో బెదిరించిన వ్యక్తికి వంతపాడుతూ కాపాడే ప్రయత్నం చేయడంతో ముఖ్యమంత్రి సీరియస్‌గా ఉన్నట్టు తెలుస్తోంది. కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిద్ధమయ్యారు. మొదటి నుంచి వివాదాల మంత్రిగా ఉన్న కొండా సురేఖపై మొత్తం మంత్రిమండలే గుర్రుగా ఉన్నట్టు తెలుస్తోంది. అందుకే దీనిపై అధినాయకత్వానికి ఫిర్యాదు చేసి తప్పించాలని చూస్తున్నారు. బుధవారం నుంచి ఓఎస్‌డీ చుట్టూ రాజుకున్న వివాదంలో ఆమె కుమార్తె చేసిన కామెంట్స్ మరింత కాక రేపాయి. ఏకంగా టెండర్ల పేర్లతో, సెటిల్మెంట్ల పేర్లతో దోపిడీ జరుగుతుంది అని సిట్టింగ్ మినిస్టర్ కూతురే కామెంట్స్ చేయడం అందర్నీ ఆశ్చర్యపరిచింది. సీఎం అనుచరుడు రోహిణ్ రెడ్డి దందాలు చేస్తున్నారని, సీఎం బ్రదర్స్ కొండల్ రెడ్డి, తిరుపతి రెడ్డి గురించి, రేవంత్ అంతర్గత విషయాలపై సుస్మిత బహిరంగంగా మీడియా ముందు విమర్శలు చేశారు. వీటన్నింటిపై గుర్రుగా ముఖ్యమంత్రి ఇంకా కొండా సురేఖను కొనసాగిస్తే వాటికి సమ్మతించినట్టు అవుతుందని భావిస్తున్నారట. అందుకే ఆమెను తప్పించేందుకు సిద్ధమయ్యారని అంటున్నారు. మేడారం పనుల టెండర్లతో మొదలైన వివాదం ఇప్పుడు మరింత పీక్స్ వెళ్లింది. అప్పటి నుంచి ముఖ్యమంత్రి మీటింగ్స్‌కు కొండా సురేఖ దూరంగా ఉంటున్నారు. ఇవాళ కేబినెట్‌కు వస్తారో రారో కూడా తెలియడం లేదు. అందుకే ఇంత గ్యాప్ వచ్చిన తర్వాత టీంగా పని చేయడం కష్టమని సీఎం సన్నిహితులు చెబుతున్నారు. కొండా సురేఖను తప్పించేందుకు అధిష్ఠానం ఓకే చెబుతుందా లేదా అన్నది మాత్రం అనుమానంగా ఉంది. అసలే బీసీల కోసం పోరాడుతున్న పార్టీగా ఎస్టాబ్లిష్ అవుతున్నారు. ఈ టైంలో ఓ బీసీ మహిళను తప్పిస్తే ఎలాంటి పరిణామాలు ఉంటాయనేది బేరీజు వేసుకుంటున్నారు. దీనికి కౌంటర్‌గా ఏం చేయాలనే విషయంపై చర్చలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. అసలే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలు, మరోవైపు లోకల్ బాడీ ఎన్నికల వేళ కొండా సురేఖపై తీసుకునే నిర్ణయం పార్టీకి ఇబ్బంది లేకుండా ఏం చేయాలో ఆలోచిస్తున్నారు. అసలే కోర్టు వివాదాలతో బీసీ సంఘాలు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ధర్నాలు నిరసనలు చేపడుతున్నారు. ఈ టైంలో ఈ నిర్ణయం తీసుకుంటే వచ్చే పరిణామాలపై సమాలోచనలు జరుపుతున్నారు. సురేఖతో పార్టీ పెద్దలు మాట్లాడి ఆమెకు స్వతహాగా తప్పుకునేలా కూడా ఒప్పించే ఛాన్స్ ఉందని అంటున్నారు. తనపై తన అనుచరులపై ఆరోపణలు వచ్చినందుకు అవి నిర్ధారణ అయ్యే వరకు పదవికి దూరంగా ఉంటానని చెప్పే ఆస్కారం లేకపోలేదని, దీని వల్ల రెండు వర్గాలను కూల్ చేసినట్టు అవుతుందని కూడా పార్టీలోని ఓ వర్గం ప్రయత్నాలు చేస్తోంది.

# బర్తరఫ్ తప్పదా...

**వరంగల్, అక్టోబరు 17, పెన్ పవర్:** మంత్రి పదవి నుంచి కొండా సురేఖను బర్తరఫ్ చేయడానికి ప్రభుత్వం లాంఛనాలు పూర్తి చేస్తోంది. దీనికి సంబంధించిన ముందస్తు సంకేతాలు అన్నీ కనిపిస్తున్నాయి. దేవాదాయ శాఖ అధికారులెవరూ కొండా సురేఖకు రిపోర్టు చేయవద్దని.. ఆమె అధీనం వల్ల ఉన్న ఫైల్స్ అన్నీ స్వాధీనం చేసుకోవాలని ఆదేశాలు ఇచ్చారు. అదే సమయంలో మంత్రులకు ప్రోటోకాల్ ప్రకారం ఇచ్చే భద్రతను కూడా తొలగించారు. వరంగల్ తో పాటు హైదరాబాద్ లో కూడా కొండా సురేఖ ఇళ్ల వద్ద భద్రతను తొలగించారు.మంత్రివర్గం నుంచి ఆమెను తప్పిస్తున్నట్లుగా సమాచారాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ కార్యాలయానికి పంపించారని తెలుస్తోంది. కొండా సురేఖ వ్యవహారం హైకమాండ్ దృష్టికి తీసుకెళ్లి.. ఆమెను మంత్రి వర్గం నుంచి తప్పించేందుకు అనుమతి తీసుకున్నారు ఇప్పటికే ఆమె విషయంలో ఎన్నో ఆరోపణలు, ఫిర్యాదులు హైకమాండ్ వద్ద ఉన్నాయి. పార్టీ నేతలతో పాటు పలువురు పారిశ్రామికవేత్తలు కూడా ఫిర్యాదు చేశారని చెబుతున్నారు.

తరచూ వివాదంలో ఇరుక్కుంటున్న కొండా సురేఖకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం షాక్ ఇచ్చింది. మేడారం జాతర అభివృద్ధి పనుల నుంచి దేవాదాయ శాఖ నుంచి తప్పించింది. మేడారంలో అభివృద్ధి పనులను ఆర్ అండ్ బి శాఖకు అప్పగిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ పనులను దగ్గరుండి నాణ్యతతో పాటు భక్తుల సౌకర్యాల కల్పన విషయంలో దేవాదాయ శాఖకు అంత సాంకేతికత లేదని భావించిన ప్రభుత్వం ఈ పనులను రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు చీఫ్ సెక్రటరీ రామకృష్ణారావు ఆదేశాలు జారీ చేశారు. మేడారం జాతర పనులలో ఇక దేవాదాయ శాఖకు సంబంధం లేదు. ఇక రోడ్లు, భవనాల శాఖ పర్యవేక్షణలోనే మేడారం పనులు జరగనున్నాయి... అంతా ఆర్ అండ్ బి మాత్రమే చూసుకునేలా ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మేడారంలో జరిగే సమ్మక్క, సారలమ్మ జాతర కు సంబంధించి అభివృద్ధి పనులు చేసేందుకు ప్రభుత్వం 101 కోట్ల రూపాయలను కేటాయించింది. అయితే ఈ పనుల టెండర్లలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తన మనుషులకు ఇచ్చారని, తమ శాఖ పరిధిలోని అంశమైనా తమను పట్టించుకోకుండా సొంత నిర్ణయాలు తీసుకుంటున్నారని కొండా కుటుంబీకులు ఆరోపించారు. ఈ నేపథ్యంలో వివాదం చెలరేగింది. కొండా మురళి పొంగులేటి పై హైకమాండ్ కు ఫిర్యాదు చేయడంతో పాటు మేడారం పనుల పరిశీలనకు మంత్రి కొండా సురేఖ దూరంగా ఉండటం కూడా రాజకీయంగా చర్చకు దారి తీసింది... దీంతో ప్రభుత్వం మేడారంలో అభివృద్ధి పనులను పర్యవేక్షణ బాధ్యత రోడ్లు భవనాల శాఖకు అప్పగిస్తూ నిర్ణయం తీసుకోవడంతో ఇప్పుడు కొండా సురేఖ ఏ రకంగా స్పందిస్తారన్నది చూడాలి. ఇప్పటికే కొండా సురేఖ ఓఎస్డీ సుమంత్ ను సస్పెండ్ చేయడమే కాకుండా తాజాగా

తీసుకున్న నిర్ణయంతో కొండా సురేఖకు చెక్ పెట్టాలన్న ఆలోచనలో ఉన్నట్లు కనపడుతుంది. ఇప్పటికే వరంగల్ జిల్లాలో ఎమ్మెల్యేలందరూ ఏకమై కొండా సురేఖ వ్యవహార శైలికి వ్యతిరేకంగా అధినాయకత్వానికి ఫిర్యాదు చేశారు. తరచూ ఏదో ఒక ఘటనతో పార్టీకి, ప్రభుత్వానికి తలనొప్పిగా మారిని కొండా కుటుంబానికి రేవంత్ రెడ్డి ఒకింత చెక్ పెట్టేందుకే ఇలాంటి నిర్ణయం తీసుకున్నారని తెలిసింది.

# అందుబాటులోకి డిజిటల్ రూపాయి యాప్

**ముంబై, అక్టోబరు 17, పెన్ పవర్:** భారతీయ రిజర్వ్ బ్యాంక్ ముంబైలో నిర్వహించిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2025లో ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయిని ప్రారంభించింది. ఆఫ్‌లైన్ డిజిటల్ రూపాయి ప్రత్యేకత ఏమిటంటే, మీరు ఇంటర్నెట్ లేదా మొబైల్ నెట్‌వర్క్ లేకుండా కూడా డిజిటల్ చెల్లింపులు చేయవచ్చు. మీరు దీన్ని నగదు రూపాయిల వలె ఖర్చు చేయవచ్చు. దీని కోసం మీరు ఏదైనాక్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాలి లేదా బటన్ ప్రెస్ చేయాలి. అప్పుడు మీ చెల్లింపు విజయవంతంగా పూర్తవుతుంది. మీరు మీ డబ్బును డిజిటల్ పద్ధతిలో మీ వాలెట్‌లో ఉంచుకోవచ్చు. డిజిటల్ రూపాయి లేదా %వ?% భారతదేశ సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీ . మీరు దీనిని భారతీయ రూపాయి డిజిటల్ అవతార్ అని కూడా చెప్పవచ్చు. మీరు ఇంటర్నెట్ లేకుండా కూడా డిజిటల్ రూపాయిని ఉపయోగించవచ్చు. ఉదాహరణకు, ఇది మీ పర్సులో ఉంచిన నగదు లాంటిదే. తేడా ఏమిటంటే ఇది డిజిటల్ రూపంలో అందుబాటులో ఉంది. మీరు దీన్ని మీ డిజిటల్ వాలెట్‌లో ఉంచుకుని ఆఫ్‌లైన్‌లో ఉపయోగించవచ్చు. అలాగే, మీ ప్రతి లావాదేవీకి బ్యాంక్ ఖాతాకు యాక్సెస్ ఉండవలసిన అవసరం లేదు. ఈ యాప్‌ల లోమిమ్మల్ని మీరు నమోదు చేసుకున్న తర్వాత, మీరు ఏదైనా వ్యక్తి లేదా వ్యాపారానికి డబ్బు చెల్లించగలరు.ఈ ఫీచర్ గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు చాలా ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ ఇంటర్నెట్, మొబైల్ నెట్‌వర్క్ సమస్యలు ఉన్నాయి. %వ?% ప్రత్యేక లక్షణం ఆఫ్‌లైన్ చెల్లింపు. దీని కోసం టెలికాం కంపెనీల సహాయం, %చీఖీజ% ఆధారిత చెల్లింపునకు ఉపయోగపడుతుంది. అంటే, మీరు ఆఫ్‌లైన్ చెల్లింపు చేయడానికి ఇంటర్నెట్ అవసరం లేదు. దీనివల్ల డబ్బు లావాదేవీలు సులభంగా జరుగుతాయి. డిజిటల్ రూపాయి దేశంలోని చాలా బ్యాంకుల్లో వాలెట్‌లుగా అందుబాటులో ఉంది. ఎస్బీఐ, ఐసిఐసిఐ బ్యాంక్, %×ణఖీజ% ఫస్ట్ బ్యాంక్, %జూ% బ్యాంక్, %ఎణఖీజ% బ్యాంక్, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, బ్యాంక్ ఆఫ్ బరోడా, కోటక్ మహీంద్రా బ్యాంక్, కెనరా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్, ఇండస్‌ఇండ్ బ్యాంక్, పంజాబ్ నేషనల్ బ్యాంక్, ఫెడరల్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్‌లలో ఇది ప్రారంభమవుతోంది.

# రేవంత్ సర్కార్ ను ముంచుతున్న ఇగోలు



**హైదరాబాద్, అక్టోబరు 17, పెన్ పవర్:** అందరూ సీనియర్ లీడర్లే. గతంలో మంత్రులుగా పని చేసిన వాళ్లు కొందరు.. కొత్తగా అమాత్య పదవిలో కొనసాగుతున్న వాళ్లు ఇంకొందరు. కానీ సీనియర్ల మధ్య ఇగో పంచాయితీ. జూనియర్లు అంటే చిన్న చూపు అన్నట్లుగా ఉందట.. తెలంగాణ క్యాబినెట్ మినిస్టర్ల లొల్లి. ఒక మంత్రి అయిపోగానే మరో మంత్రి రచ్చకెక్కి ఇష్యూ చేస్తుండటంతో..ప్రభుత్వం, పార్టీకి డ్యామేజ్ జరుగుతుందని సీఎం రేవంత్ సీరియస్ అవుతున్నారట. ఇలా అయితే కుదరదు. ఇక నుంచి యాక్షనే అంటున్నారట. మంత్రులను గాడిన పెట్టేందుకు సీఎం రేవంత్ ఏం చేయబోతున్నారు? అమాత్యులపై చర్యలు అంటే ఎలా ఉండబోతున్నాయి?తెలంగాణలో మంత్రుల మధ్య కొట్లాటలు.. ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి పరువు సమస్యగా మారాయి. రెండేళ్లైనా నిండక ముందే..మంత్రులు గొడవలకు దిగడం.. సర్కార్ ఇమేజ్‌కు డ్యామేజ్ చేస్తుందని టాక్. అమాత్యుల గిల్లి కజ్జాలపై సీరియస్‌గా ఉన్న సీఎం రేవంత్..మంత్రులను గాడిన పెట్టడంపై దృష్టి పెట్టారట. మొన్న పొన్నం, అడ్లూరి..నిన్న కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి..ఇప్పుడు వివేక్ ఎంట్రీతో..అడ్లూరితో వివాదంపై రచ్చ.ఇలా రోజుకో ఇద్దరు మంత్రుల వివాదం న్యూస్ హెడ్‌లైన్‌గా మారి ప్రభుత్వానికి హెడెక్‌గా మారిందట. పైగా డైరెక్టుగా అధిష్టానం పెద్దలకే ఒకరిపై మరొకరు కంప్లైంట్ చేసుకుంటుండటం కూడా ప్రభుత్వాన్ని బజారున పడేస్తుందన్న భావనలో ఉన్నారట సీఎం రేవంత్. ఈ క్రమంలోనే కాంట్రవర్సీకి కేరాఫ్‌గా ఉంటున్న మంత్రుల తీరుపై ఆగ్రహంగా ఉన్న ముఖ్యమంత్రి..తీరు మార్చుకోవాలని సూచించారట.మంత్రుల మధ్య అభిప్రాయ బేధాలు ఉంటే..ఇంటర్నల్‌గా డిస్కస్ చేసుకోవాలి కానీ.. మీడియాకెక్కి రచ్చ చేస్తుంటే ప్రభుత్వం పరువు పోతుందని..ఓ సీనియర్ మంత్రి వాపోయినట్లు టాక్. ప్రతిపక్షాల ముందు చులకన కావొస్తుందని సీఎం రేవంత్ రెడ్డి కూడా ఆగ్రహంగా ఉన్నారట. మంత్రులకు అనుమానాలు, అపోహలు ఉంటే..నేరుగా తనతో మాట్లాడొచ్చని..అలా కాకుండా..ఒకరిని ఒకరు టార్గెట్ చేసుకోవడం ఏంటని..క్లాస్ తీసుకున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి.సేమ్ టైమ్ వివాదాస్పద మంత్రులపై యాక్షన్ తప్పదని చెప్పకనే చెప్పారట ముఖ్యమంత్రి. నిత్యం ప్రభుత్వాన్ని ఇరకాటంలో పడేస్తూ..ఏదో ఒక వివాదంతో మీడియాకు ఎక్కుతున్న మంత్రులపై వేటు తప్పదని అంటున్నారట. అందులో భాగంగానే వివాదాస్పద మంత్రుల శాఖలపై సీఎంవో నిఘా పెట్టిందట. ఈ క్రమంలోనే కొండా సురేఖ శాఖలోని ఓఎస్డీని తప్పించారని అంటున్నారు. కాంట్రవర్సీల్లో నిలుస్తున్న మంత్రులను కూడా తప్పించేందుకు కూడా వెనకాడబోమంటున్నారట.స్థానిక సంస్థల ఎన్నికల తర్వాత క్యాబినెట్‌లో ఖాళీగా ఉన్న మిగిలిన మూడు పోస్టులు భర్తీ చేసేప్పుడు..ఇప్పుడున్న క్యాబినెట్ మంత్రుల్లో కూడా మార్పులు చేర్పులు ఉంటాయట. అవసరమైతే కొందరు మంత్రులను తప్పించడమో .. లేకపోతే శాఖలను మార్చడమో చేయాలని భావిస్తున్నారట. ఇదే విషయాన్ని మంత్రులకు సుతిమెత్తంగా సీఎం రేవంత్ వివరించారన్న టాక్ సెక్రటేరియట్ వర్గాల్లో వినిపిస్తోంది.ఏదేమైనా మంత్రుల ఆధిపత్య పోరు తలనొప్పిగా మారుతుండటంతో పాటు..జనరల్ ఎలక్షన్ రేసు మొదలవుతున్న టైమ్‌లో ఇలాంటి విషయాల్లో ఏ మాత్రం జాప్యం చేయొద్దని సీఎం రేవంత్ ఫిక్స్ అయ్యారట. మరి ముఖ్యమంత్రి అల్టిమేటంతో అమాత్యుల తీరు మారేనా? లేకపోతే ఇలాగే గ్రూప్‌వార్‌ను కంటిన్యూ చేస్తారా అనేది చూడాలి.

# నందినగర్ లో వార్ రూమ్..

**హైదరాబాద్, అక్టోబరు 17, పెన్ పవర్:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికను బిఅరెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. ఎట్టి పరిస్థితుల్లో జూబ్లీహిల్స్‌లో గెలవాలని బీఅరెస్ వార్ రూమ్ నుంచి నేతలకు, ఇన్చార్జీలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. వార్ రూమ్ నుంచి ఎవరెవరు మానిటరింగ్ చేస్తున్నారు. క్షేత్రస్థాయిలో ప్రచారం చేస్తున్న ఇన్చార్జీలకు ఇచ్చిన టాస్క్ ఏంటి..? జూబ్లీహిల్స్‌లో కారు ప్రచార వ్యూహంపై.. ప్రత్యేక కథనం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపుపై ప్రత్యేక దృష్టి పెట్టింది. నంది నగర్‌లోని కేసీఆర్ నివాసంలో వార్ రూమ్‌ను ఏర్పాటు చేసి ఎన్నికల ప్రచార వ్యూహాలను అక్కడి నుంచే అమలు చేస్తూ ఇన్చార్జిలకు దిశా నిర్దేశం చేస్తున్నారు. ఒక్కో డివిజన్‌కు ఒక ఇన్చార్జిని ఇప్పటికే నియమించిన పార్టీ.. మరో 55 మంది ఇన్చార్జిలను బూతుల వారిగా నియమించింది.55 మంది ఇన్చార్జిలతో పాటు వివిధ నియోజకవర్గాల నుంచి కార్యకర్తలు సైతం తరలివచ్చి ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లి ప్రచారంలో పాల్గొనేలా ప్రణాళిక సిద్ధం చేశారు. లోకల్ లీడర్లను కలుపుకొని వెళ్లకపోతే ఓటర్లకు, లీడర్లకు మధ్య గ్యాప్ ఉండే అవకాశం ఉంటుంది కాబట్టి స్థానిక కేడర్‌కే ఫస్ట్ ప్రయారిటీ ఇస్తూ వాళ్లతో ప్రచారం చేసేలా షెడ్యూల్ ని ఖరారు చేశారు. అన్ని సామాజిక వర్గాల ప్రజలను కలిసేలా ప్లాన్ చేస్తున్నారు. ముఖ్యంగా.. బస్తీలపై ఎక్కువ దృష్టి పెట్టేలా వ్యూహ రచన చేస్తున్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఏ విధంగా అయితే ఫార్ములాను అమలు చేసిందో అదే ఫార్ములాను జూబ్లీహిల్స్ ఎన్నికల్లో అమలు చేయాలని డిసైడ్ అయింది గులాబీ అధిష్టానం. అందులో భాగంగానే నందినగర్‌లో ఏర్పాటు చేసిన వార్ రూమ్ లో టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తో పాటు పార్టీ సీనియర్ నేతలు హరీష్ రావు, తలసాని శ్రీనివాస్ యాదవ్ ,మహమ్మద్ అలీ, పద్మారావు గౌడ్ వార్ రూమ్ ఇన్చార్జీలుగా ఉన్నారు. ఎప్పటికప్పుడు జూబ్లీహిల్స్‌లో ప్రచార సరళిని, జనాల నాడీని విశ్లేషిస్తూ వ్యూహాలను అమలు చేస్తూ ముందుకు వెళ్తున్నారు. నియోజకవర్గంలో బీఆర్ఎస్ చేసిన అభివృద్ధి, కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లేలా..కార్యాచరణ రూపొందిస్తున్నారు. అందులో భాగంగానే ప్రతి గడపకి కాంగ్రెస్ ఇచ్చిన హామీలకు సంబంధించిన బాకీ కార్డ్ లను పంపిణీ చేస్తున్నారు బిఆర్ఎస్ నేతలు. గతంలో బీఆర్ఎస్ చేసిన పనులకు.. ఇప్పుడు కాంగ్రెస్ పాలనకు తేడా చూపుతూ ప్రజల మద్దతు కూడగట్టాలని చూస్తోంది.

## రాధా... ఎందుకింత బాధ

**విజయవాడ, అక్టోబరు 17 పెన్ పవర్:** :బెజవాడ నాయకుడు వంగవీటి రాధా రాజకీయంగా చాలా నష్టపోతున్నారు. ఇప్పటికే దశాబ్ద కాలం నుంచి ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. ఆయన ఉన్న పార్టీ అధికారంలో ఉన్నప్పటికీ వంగవీటి రాధాకు ఎందుకో రాజకీయ పదవి దక్కడం లేదు. వంగవీటి రంగా కుమారుడిగా బలమైన కాపు సామాజికవర్గం నేతగా వంగవీటి రాధాకు సాధారణంగా పదవి వెతుక్కుంటూ రావాల్సి ఉంది. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అలా జరగడం లేదు. అందుకు కారణం కులం కార్డు ఇప్పుడు డైవర్ట్ అయిపోయిందంటున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఎంట్రీతో వంగవీటి రాధాను పెద్దగా పట్టించుకోవడం లేదని ఆయన వర్గం నుంచే విమర్శలు వినిపిస్తున్నాయి.వంగవీటి రాధా ఇప్పటికే అన్ని పార్టీలూ మారారు. కాంగ్రెస్, ప్రజారాజ్యం, వైసీపీ, టీడీపీ ఇలా నాలుగు పార్టీలు మారిన వంగవీటి రాధాకు చివరకు పోటీ చేయడానికి కూడా స్థానం దక్కని పరిస్థితి నెలకొనడంతో ఆయన రంగా అనుచరుల్లో బాధ అంతా ఇంతా కాదు. వంగవీటి కుటుంబానికి ఇప్పటికీ రాష్ట్ర రాజకీయాల్లో ఒక పేరు ఉంది. రంగా పేరుతో పాటు ఆయన విగ్రహాలు కూడా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నాయి. రంగాను పేదల దేవుడిగా భావిస్తారు. కేవలం కాపు సామాజికవర్గానికి మాత్రమే కాకుండా రంగాకు అన్ని కులాల నుంచి అభిమానులు ఇప్పటికీ ఉన్నారు. కానీ వంగవీటి రాధా విషయంలో మాత్రం అది రివర్స్ అయిందంటున్నారు. రాధా కూడా పెద్దగా రాజకీయాలను పట్టించుకోకుండా తిరుగుతుండటం అనుచరులను కొంత అయోమయానికి గురి చేస్తుంది.. ఇక ఇటీవల టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ వంగవీటి రాధాను పిలిపించుకుని మాట్లాడారు. దీంతో వంగవీటి రాధాకు కూడా పదవి రెడీ అయిందన్న ప్రచారం జరిగింది. ఆయనను అందుకే లోకేశ్ పిలిచి మరీ మాట్లాడారంటున్నారు. వంగవీటి రాధా హైదరాబాద్ లో ఉంటే అమరావతికి పిలిచి పదవిపై లోకేశ్ హామీ ఇచ్చినట్లు సమాచారం. గంట సేపు ఇద్దరి భేటీ కొనసాగింది. అయితే ఇటీవల వంగవీటి రాధా తన కుమార్తె వేడుకకు సందర్భంగా కొడాలి నాని, వల్లభనేని వంశీ హాజరు కావడంతో టీడీపీ సోషల్ మీడియాలో కొన్ని నెగిటివ్ కామెంట్స్ కనిపించాయి. అయినా వంగవీటి రాధాను టీడీపీ వదులుకోదని, ఆయనకు పదవి గ్యారంటీగా దక్కుతుందని అంటున్నారు. చూడాలి ఏం జరుగుతుందో?

## మాంస విక్రయాలకు కొత్త లైసెన్సింగ్ విధానం

**ఏలూరు, అక్టోబరు 17 పెన్ పవర్:**ఏపీ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. చికెన్ షాపులు, విక్రయాలకు సంబంధించిన అంశంపై ఒక నిర్ణయానికి వచ్చింది. చికెన్ విక్రయాల్లో అక్రమాలను అరికట్టేందుకు కొత్త లైసెన్సింగ్ విధానాన్ని తీసుకురావాలని నిర్ణయించింది. రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చికెన్ వ్యాపారంలో పారదర్శకతను పెంచేందుకు లైసెన్సింగ్ విధానాన్ని ప్రవేశపెడుతోంది. దీని ద్వారా ప్రతి చికెన్ దుకాణానికి లైసెన్స్ తప్పనిసరి. ఈ లైసెన్సు ద్వారా కోళ్ల సప్లై చైన్ ను పూర్తిగా పర్యవేక్షించవచ్చు. పౌల్ట్రీ ఫారాల నుంచి కోళ్లు ఎక్కడి నుంచి వస్తున్నాయి? షాపుల యజమానులు ఎవరికి అమ్ముతున్నారు? అనే విషయాలను ట్రాక్ చేసేలా పక్కా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ బోర్డు తీర్మానం చేసింది. ఈ సమాచారాన్ని పక్కాగా నమోదు చేస్తారు.ఆహార రంగంలో చికెన్ అమ్మకాలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయి. అయితే చికెన్ విక్రయాల్లో భారీగా అవకతవకలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇటీవల విజయవాడలో పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో.. సంస్థ చైర్మన్ ప్రకాష్ నాయుడు ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. పశుసంవర్ధక శాఖ కీలక అధికారులు సైతం పాల్గొన్నారు. గతంలో జరిగిన మాంసం మాఫియా అక్రమాలపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అందులో భాగంగా ప్రతి చికెన్ షాప్ కచ్చితంగా లైసెన్స్ తీసుకోవాల్సిందేనని తీర్మానించారు. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం మాంసం దుకాణాల క్రమబద్ధీకరణ పై దృష్టి సారించింది. మున్సిపాలిటీలో మాంసం దుకాణాలపై అకాస్మిక దాడులు చేసి అక్రమాలను అరికట్టాలని నిర్ణయించింది. హెూటల్సు రెస్టారెంట్ల నిర్వాహకులు తప్పనిసరిగా గుర్తింపు పొందిన చికెన్ షాపుల నుంచే మాంసం కొనుగోలు చేసేలా ప్రోత్సహించనుంది ఏపీ ప్రభుత్వం.సాధారణంగా పౌల్ట్రీ లో కోళ్లు పెరిగేందుకు స్టెరాయిడ్లు ఎక్కువగా వాడుతారు. అలా వాడితేనే కోళ్ల ఎదుగుదల ఉంటుంది. వ్యాపారం లాభసాటిగా ఉంటుంది. అయితే ఇకనుంచి స్టెరాయిడ్లు వాడకుండా ప్రభుత్వం తనిఖీలు ముమ్మరం చేయనుంది. స్టెరాయిడ్లు వాడిన కోళ్ల మాంసం తింటున్న వారికి అనారోగ్య సమస్యలు కలుగుతున్నాయి. అందుకే వాటిని నియంత్రించాలని నిర్ణయం తీసుకున్నారు. మరోవైపు చికెన్ షాపుల్లో వ్యర్థాలను చేపలకు ఆహారంగా వాడుతున్న మాఫియాను అరికట్టి.. ప్రజారోగ్యాన్ని ఇబ్బందిగా కలగకుండా వ్యర్థాలను సేకరించి సురక్షితంగా పారవేయాలని కూడా ప్రభుత్వం ఆదేశించింది. మరోవైపు మాంస అభివృద్ధి సంస్థ ద్వారా మున్సిపాలిటీలు, నగర పంచాయతీల్లో ఒక్కో మోడల్ దుకాణం ఏర్పాటు చేయాలని నిర్ణయించడం విశేషం. మొత్తానికైతే చికెన్ దుకాణదారుడు కచ్చితంగా లైసెన్స్ తీసుకునేలా నిర్ణయం తీసుకోవడం మాత్రం ఆహ్వానించదగ్గ పరిణామం

## తలగాచిపల్లి క్రాస్ వద్ద టైర్ పేలి దగ్ధమైన బస్సు.. 29 మంది క్షేమం

**అనంతపురం పెన్ పవర్:**గార్లదిన్నె మండలం తలగాచిపల్లి క్రాస్ వద్ద 44వ జాతీయ రహదారిపై అర్ధరాత్రి పెను ప్రమాదం తప్పింది. ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బెంగళూరు నుంచి రాయచూర్ లోని దేవదుర్గకు వెళ్తుండగా మార్గమధ్య లో బస్సు టైర్ పగిలింది. మంటలు ఎగిసి పడటంతో బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఆ సమయంలో బస్సులో ఉన్న 29 మంది ప్రయాణికులు అప్రమత్తమై సురక్షితంగా బయటపడ్డారు. ఎస్సై మహమ్మద్ గౌస్ ఘటనా స్థలానికి చేరుకొని దర్యాప్తు చేపట్టారు...

## నైరుతి తిరోగమనం..

### ఈశాన్యపు ఆగమనంఆ జిల్లాలకు భారీ వర్ష సూచ

**ముంబై, అక్టోబరు 17, పెన్ పవర్:**ఈశాన్య రుతుపవనాల ప్రభావం ఎక్కువగా ఆంధ్రప్రదేశ్‌తో పాటుగా తమిళనాడు, కర్ణాటక, కేరళ పాండిచ్చేరిలో ప్రభావం చూపించే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. ఇక తెలుగు రాష్ట్రాల్లోని పలు జిల్లాల్లో మోస్తారు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, దక్షిణ కోస్తా తీరం వెంబడి 35-45కిమీ వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ ప్రకటించింది. ఏపీలోని ప్రకాశం, నెల్లూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ స్పష్టం చేసింది. అనంతపురం, శ్రీసత్యసాయి, కడప, అన్నమయ్య, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని సమాచారం.మరోవైపు తెలంగాణ లోని నిజామాబాద్, ఖమ్మం, నల్లగొండ, సూర్యాపేట, వరంగల్, హనుమకొండ, కామారెడ్డి జిల్లాలలో అక్కడక్కడ మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెబుతోంది. అలాగే మరి కొన్ని జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి ఉరుములతో గంటకు 40 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే అవకాశం ఉందని స్పష్టం చేస్తున్నారు. కాగా రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. వర్షాల సమయంలో వాగులు, చెరువులు, కాల్వల దగ్గరికి వెళ్లరాదని విపత్తు నిర్వహణ సంస్థ హెచ్చరించింది.

## లంచం తీసుకుంటూ దొరికిన డీఐజీ.. రహస్య స్థావరంలో బయటపడ్డ ఆస్తుల గుట్టు!

**ఛండీఘడ్, అక్టోబరు 17, పెన్ పవర్:**రూ. 8 లక్షల లంచం తీసుకుంటుండగా ఓ డిఐజితో పాటు ఒక ప్రైవేట్ వ్యక్తిని సిబిఐ అరెస్టు చేసింది. అరెస్టయిన ఐపీఎస్ అధికారి 2009 బ్యాచ్ కు చెందిన వ్యక్తి. ప్రస్తుతం పంజాబ్ పోలీస్ రోపర్ రేంజ్‌గా విధులు నిర్వహిస్తున్నారు. డిఐజి ఇల్లు, ఇతర ప్రాంగణాలలో జరిగిన దాడులలో సిబిఐ అనేక విలాసవంతమైన వస్తువులను స్వాధీనం చేసుకుంది.సీబీఐ తెలిపిన ప్రకారం, తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను పరిష్కరించేందుకు బదులుగా ఒక వ్యాపారవేత్త నుండి పంజాబ్ పోలీస్ రోపర్ రేంజ్ డిఐజి హర్చరణ్ సింగ్ భుల్లార్ రూ. 8 లక్షల లంచం డిమాండ్ చేశారు. తదుపరి పోలీసు చర్యలు తీసుకోకుండా ఉన్నాడని, చట్టవిరుద్ధమైన నెలవారీ చెల్లింపులు కూడా చేయాలని డిఐజి డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.బాధితుడి నుంచి ఫిర్యాదు అందిన తర్వాత అక్టోబర్ 16న సీబీఐ కేసు నమోదు చేసింది. చండీగఢ్‌లోని సెక్టార్ 21లో ఒక ఉచ్చును పన్నారు. నిందితుడి మధ్యవర్తి ద్వారా రూ. 8 లక్షలు తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్‌గా పట్టుబడ్డాడు. ఈ ఉచ్చులో, ఫిర్యాదుదారుడు డీఐజీకి కాల్ చేశాడని, ఆ అధికారి డబ్బు అందుకున్నట్లు అంగీకరించారని, మధ్యవర్తి, ఫిర్యాదుదారుడిని తన కార్యాలయానికి పిలిపించారని సీబీఐ పేర్కొంది. ఆ తర్వాత సీబీఐ బృందం డీఐజీని ఆయన కార్యాలయం నుంచి అరెస్టు చేసింది.ఈ దాడిలో, సిబిఐ డిఐజి ఇళ్ళు, ఇతర ప్రాంగణాల నుండి భారీ మొత్తంలో నగదు, విలువైన వస్తువులను స్వాధీనం చేసుకుంది. వాటిలో దాదాపు రూ. 5 కోట్ల నగదు, 1.5 కిలోల బంగారం, ఆభరణాలు, పంజాబ్‌లోని ఆస్తులకు సంబంధించిన అనేక పత్రాలు, మెర్సిడెస్, ఆడి కార్లు, 22 ఖరీదైన గడియారాలు ఉన్నాయి. విదేశీ మద్యం సీసాలు, తుపాకులను కూడా స్వాధీనం చేసుకున్నారు.అదనంగా, ఇల్లు, ఇంటి ఆవరణ నుండి లాకర్ కీలు, 40 లీటర్ల విదేశీ మద్యం బాటిళ్లు, డబుల్ బ్యారెల్ గన్, ఒక పిస్టల్, ఒక రివాల్వర్, ఒక ఎయిర్ గన్ స్వాధీనం చేసుకున్నారు. మధ్యవర్తి నుండి 2.1 మిలియన్ల రూపాయల నగదును కూడా సీబీఐ స్వాధీనం చేసుకుంది. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అక్టోబర్ 17న కోర్టులో హాజరుపరుస్తామని సీబీఐ అధికారులు తెలిపారు. మరిన్ని సోదాలు, దర్యాప్తులు కొనసాగుతున్నాయని సీబీఐ పేర్కొంది.

# ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్




**విజయవాడ, అక్టోబరు 17 పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం విక్రయాలను అరికట్టేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా యాప్'ను ప్రవేశపెట్టారు. ఈ యాప్ ద్వారా ప్రతి మద్యం బాటిల్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేసి .. అది నిజమైనదా కాదా తెలుసుకోవచ్చు. మద్యం షాపుల్లో అమ్మే ముందు బాటిళ్లను స్కాన్ చేయడం తప్పనిసరి చేస్తూ కొత్త నిబంధనలు అమలు చేస్తున్నారు రాష్ట్రవ్యాప్తంగా మద్యం విక్రయాల్లో పారదర్శకత పెంచి, నకిలీ మద్యం మాఫియాను నిర్మూలిస్తాయని ప్రభుత్వం చెబుతోంది. ఆంధ్రప్రదేశ్ స్టేట్ బెవరేజెస్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న ఈ నిబంధనలు అక్టోబర్ 13 నుంచి రాష్ట్రవ్యాప్తంగా దశలవారీగా అమలు చేస్తున్నారు. కొత్త రూల్స్ ప్రకారం క్యూఆర్ కోడ్ స్కానింగ్ తప్పనిసరి చేశారు. ప్రతి మద్యం బాటిల్‌పై జియో-ట్యాగ్ చేసిన క్యూఆర్ కోడ్ ఉంటుంది. షాపుల్లో అమ్మే ముందు ఈ కోడ్‌ను స్కాన్ చేయాలి. ఇది బాటిల్ డిస్ట్రిబ్యూషన్, తయారీ, డెస్టినేషన్ వివరాలు చూపిస్తుంది. జియో-ట్యాగింగ్ వల్ల బాటిళ్లు నిర్దేశిత ప్రాంతాల్లో మాత్రమే విక్రయించాల్సి ఉంటుంది. బెల్టు దుకాణాలకు మద్యం వెళ్లదు. వినియోగదారులు 'ఏపీ ఎక్సైజ్ సురక్షా' యాప్‌ను డౌన్‌లోడ్ చేసి, బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్ చేయవచ్చు. ఇది బాటిల్ ఆథెంటిక్ కాదా, మాన్యుఫాక్చర్ డేట్, ఎక్స్‌పైరీ, బ్యాచ్ నంబర్ వంటి వివరాలు చూపిస్తుంది. యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉంది. మద్యం షాపుల లైసెన్స్ హెూల్డర్లు స్కానింగ్ ప్రక్రియను అనుసరించకపోతే, లైసెన్స్ రద్దు, జరిమానాలు విధిస్తారు. ఇది రాష్ట్రంలోని 3,500కు పైగా మద్యం షాపులకు వర్తిస్తుంది. డిజిటల్ పేమెంట్ సిస్టమ్‌ను కూడా ఇంటిగ్రేట్ చేశారు. షాపుల్లో %ఖూ×/ు=% కోడ్ ద్వారా పేమెంట్స్ చేయవచ్చు, కానీ ఇది క్యూఆర్ కోడ్ స్కానింగ్‌తో సంబంధం లేదు. ఏపీలో ఇటీవల నకిలీ లిక్కర్ తయారు చేసే ముఠా పట్టుబడింది. అందుకే ఈ యాప్ సాయంతో నకిలీ లిక్కర్ అనేది లేకుండా చేయాలని నిర్ణయించారు. ఈ నిబంధనలు రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయడానికి ఎక్సైజ్ డిపార్ట్‌మెంట్ స్పెషల్ టాస్క్ ఫోర్స్‌లు ఏర్పాటు చేసింది. షాపుల్లో స్కానర్లు, ట్రైనింగ్ ఇస్తున్నారు. వినియోగదారులు యాప్ డౌన్‌లోడ్ చేసి, ఫీడ్‌బ్యాక్ ఇవ్వవచ్చు. ఇది బ్లాక్ మార్కెట్, బెల్ట్ షాపులను అరికట్టి, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతుందని అధికారులు తెలిపారు.

# అనంతలో రేమండ్ గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు

**అనంతపురం, అక్టోబరు 17, పెన్ పవర్:**
ఏపీలో మరో ప్రఖ్యాత సంస్థ పెట్టుబడులతో వచ్చింది. రేమండ్ గ్రూప్ ఆంధ్రప్రదేశ్‌లోని అనంతపురం జిల్లాలో రెండు గ్లోబల్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్లు స్థాపించనుంది. ఏరోస్పేస్ మరియు ఆటోమోటివ్ సెక్టార్లలో ఈ ప్రాజెక్టులు రూ.1,000 కోట్ల పెట్టుబడితో ఏర్పాటు కానున్నాయి. ఇవి 5,400 ఉద్యోగాలు సృష్టిస్తాయి, రూ.695 కోట్ల ప్రభుత్వ ప్రోత్సాహకాలు పొందనున్నాయి. రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్, ఆటో కాంపోనెంట్లలో తన వ్యాపారాలను విస్తరిస్తోంది. స్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ప్రమోషన్ బోర్డ్ ఈ ప్రాజెక్టులకు ఇప్పటికే క్లియరెన్స్ ఇచ్చింది. మొత్తం రూ.943 కోట్ల పెట్టుబడికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రూ.695 కోట్లకు పైగా ప్రోత్సాహకాలు ఇస్తుంది . ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్ యూనిట్ గుడిపల్లిలో, ఆటోమోటివ్ యూనిట్ టెకులోడు గ్రామంలో ఏర్పాటు కానున్నాయి %జీఖ% మైని ప్రెసిషన్ టెక్నాలజీ కింద రూ.430 కోట్ల పెట్టుబడితో స్థాపిస్తారు. ఈ ప్రాజెక్టు 4,096 మందికి నేరుగా ఉద్యోగాలు కల్పిస్తుంది. %జీఖ% మైని గ్లోబల్ ఏరోస్పేస్ కింద 47 ఎకరాల్లో రూ.510 కోట్ల పెట్టుబడితో నిర్మాణం జరుగుతుంది. 1,400 ఉద్యోగాలు సృష్టిస్తుంది. ఈ ప్రాజెక్టులు రేమండ్ గ్రూప్‌ను హై-ప్రెసిషన్ ఇంజినీరింగ్, ఆటో మరియు ఏరోస్పేస్ కాంపోనెంట్లలో మరింత బలోపేతం చేస్తాయి. 2023లో మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్‌లో మెజారిటీ స్టేక్ కొనుగోలు చేసి, రేమండ్ గ్రూప్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్‌లోకి అడుగుపెట్టింది. 1973లో స్థాపించబడిన మైని ప్రెసిషన్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఆటోమోటివ్ మరియు ఇండస్ట్రియల్ కాంపోనెంట్ల మాన్యుఫాక్చరింగ్‌లో బలమైన వారసత్వం కలిగి ఉంది. 2004లో ఏరోస్పేస్‌లోకి అడుగుపెట్టి, గ్లోబల్ ఎయిర్‌క్రాఫ్ట్ ఒరిజినల్ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్లకు మిషన్-క్రిటికల్ కాంపోనెంట్లు సరఫరా చేస్తోంది. మైని గ్లోబల్ ఏరోస్పేస్ లిమిటెడ్ ఏరోస్పేస్ మాన్యుఫాక్చరింగ్, ప్రెసిషన్ ఇంజినీరింగ్, హై-కాంప్లెక్సిటీ కాంపోనెంట్లు తయారీలో గ్లోబల్ ర , టియర్- సప్లయర్లకు విశ్వసనీయ పేరు. ఈ ప్రాజెక్ట్‌కు అనంతపురం ఎంపిక కావడంలో కీలక పాత్ర పోషించింది ప్రభుత్వ పారిశ్రామిక విధానాలు. టెక్స్‌టైల్ రాజు రేమండ్, ఇప్పుడు అనంతపురం నుంచి ప్రపంచానికి హై-టెక్ భాగాలను పంపించబోతున్నది. ఇది కేవలం ఒక వెయ్యికోట్ల పెట్టుబడి కాదుఇది %ూ్రా% భవిష్యత్తుపై, మౌలిక సదుపాయాలపై, యువతపై రేమండ్ నమ్మకం. సాంప్రదాయేతర రంగాల్లో ఉపాధి అవకాశాలు, స్థానిక ఆర్థిక వ్యవస్థకు ఊపునిచ్చే శక్తి, మరియు అనంతపురాన్ని దేశంలోనే ఒక ఏరోస్పేస్-ఆటోమోటివ్ హబ్‌గా తీర్చిదిద్దే శక్తివంతమైన అడుగుగా భావిస్తున్నారు.

# సింహపురిలో సైనికుల తగువలాటలు

**నెల్లూరు, అక్టోబరు 17, పెన్ పవర్:**
ఉమ్మడి నెల్లూరు జిల్లాలో జనసేన పార్టీ ప్రభావం అంతంత మాత్రమే. 2024 ఎన్నికలకు ముందు అప్పటి జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు మనుక్రాంత్ రెడ్డి జనసేనను వీడి వైసీపీలోకి వెళ్లడంతో అప్పటి నుంచి పార్టీ పరిస్థితి అగమ్య గోచరంగా మారింది. గునుకుల కిషోర్, నూనె మల్లికార్జున యాదవ్, సుజయ్ బాబు, నలిశెట్టి శ్రీధర్, వంటి నాయకులు తప్ప చెప్పుకోదగ్గ నాయకులెవరూ ఆ పార్టీలో లేకుండా పోయారు. దీంతో జనసేన పార్టీ ప్రభావం ఉమ్మడి నెల్లూరు జిల్లాలో పెద్దగా కనిపించేది కాదు. ఉన్న నాయకులే ఏదో ఒక కార్యక్రమంతో జనాల్లోకి వస్తూ పార్టీని ఎంతో కొంత బలోపేతం చేయాలని ప్రయత్నించే వారు. జనసేన పార్టీ ఉమ్మడి నెల్లూరు జిల్లాలో బలోపేతం దిశగా ముందుకెళ్తోంది. ఇలాంటి పరిస్థితుల్లో జనసేన నేతల వర్గ విభేదాలు ఒక్కసారిగా బయటపడ్డాయి. జనసేన నేత, టిడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ కుమార్‌ను టార్గెట్ చేసుకొని పార్టీలో మొదటి నుంచి ఉన్న నియోజకవర్గ ఇంచార్జులందరూ తిరుగుబాటు ఎగుర వేశారు. అజయ్ కుమార్ యాంటీ వర్గం అంతా ఏకమై ఆరోపణలు, విమర్శలు గుప్పిస్తున్నారు.జిల్లాలో పార్టీని అజయ్ కుమార్ సర్వ నాశనం చేస్తున్నారని.. పార్టీని రోడ్డున పడేస్తున్నారని మండిపడుతున్నారు. తామందరం కష్టపడితే.. లాబీయింగ్ చేసి అజయ్ కుమార్ పదవి తెచ్చుకున్నారనేది ఆయన వ్యతిరేక వర్గం వాదన. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు పనిచేసిన నాయకులందరినీ పక్కన పెట్టేసి తన వర్గానికి చెందిన కొత్త వారికే ప్రాధాన్యత ఇస్తున్నారని అజయ్ కుమార్ తీరును తప్పుబడుతున్నారు. అంతేకాక జనసేన నియోజకవర్గ ఇంచార్జిలకు పనులు చేయొద్దంటూ..మంత్రులకు, ఎమ్మెల్యేలకు అజయ్ కుమార్ సూచిస్తున్నారని ఆరోపిస్తున్నారు.పార్టీ అధికారంలోకి రావడానికి తామంతా కృషి చేస్తే.. తమ కష్టాన్ని అధిష్టానం దగ్గర తాకట్టు పెట్టి అజయ్ కుమార్ నామినేటెడ్ పదవి తెచ్చుకుని ఇలా చేస్తున్నారని విమర్శిస్తున్నారు. జిల్లాలో పార్టీ కోసం ఏనాడూ పని చేయకుండా, ఇప్పుడు పదవితో నెల్లూరుకు వచ్చి పార్టీలో గ్రూపులు కట్టి, గందరగోళానికి దారితీస్తున్నాడని ఫైర్ అవుతున్నారు. ఎన్నికల సమయంలోనే వెంకటగిరి నియోజకవర్గ ఇంచార్జ్‌గా ఉన్న గూడూరు వెంకటేశ్వర్లు సైతం అజయ్ తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారట. జిల్లాలో పార్టీని నాశనం చేస్తున్నారంటూ తీవ్ర విమర్శలు అప్ప ట్లో కలకలం రేపాయి. జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని అజయ్‌పై విమర్శలు వచ్చాయి.వేములపాటి అజయ్‌కుమార్ మొన్నటి వరకు కూడా రాజకీయాల్లో పెద్దగా పరిచయం లేని వ్యక్తి. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నాగబాబులతో సన్నిహిత సంబంధాలున్న వ్యక్తి. ప్రభుత్వంలో జనసేన భాగమైనప్పటి నుంచి..నెల్లూరు జిల్లాలో అన్ని తానై వ్యవహరిస్తున్నారట. నెల్లూరు సిటీ నియోజకవర్గంలో జనసేనకు క్యాడర్ ఉంది. కోవూరు, వెంకటగిరి, ఆత్మకూరులో కూడా ఎంతో కొంత కార్యకర్తలు ఉన్నారు. ఆయా నియోజకవర్గాల్లో అజయ్ కుమార్ మరొక వర్గాన్ని ప్రోత్సహిస్తున్నారన్న ఆరోపణలున్నాయి.పవన్ కల్యాణ్, నాగబాబు దగ్గరికి ఎవరినీ పోనివ్వకుండా..అంతా తానే అన్నట్లు అజయ్ కుమార్ వ్యవహరిస్తున్నారట. ఇదే జనసేన పార్టీలో ముందు నుంచి పనిచేస్తున్న నేతలకు ఆగ్రహం తెప్పిస్తుందట. అజయ్ కుమార్‌ను కాదని ఎవరైనా పవన్ కల్యాణ్‌ను గానీ, నాదెండ్ల మనోహర్‌ను కానీ కలిస్తే వారిని దూరం పెట్టేలా వ్యవహరిస్తున్నారట. అందుకే నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు ఆధ్వర్యంలో..జనసేన నియోజకవర్గ ఇంచార్జ్‌లంతా ఒక్కతాటిపైకి వచ్చి దుమ్మెత్తిపోస్తున్నారట.కూటమి మంత్రులు, ఎమ్మెల్యేలతో..అజయ్ కుమార్‌కు సన్నిహిత సంబంధాలు ఉన్నప్పటికీ పార్టీ బలోపేతం చేయకుండా గ్రూప్‌లను ప్రోత్సహిస్తున్నారని మండిపడుతున్నారు. పార్టీ బలోపేతానికి ఒక్క కార్యక్రమం కూడా ఆయన చేయడం లేదట. సొంతంగా కార్యక్రమం చేసేవారిని సైతం అడ్డుకుని ఇబ్బంది పెడుతున్నారట. అజయ్ కుమార్ లాంటి వ్యక్తులు నెల్లూరు జనసేనలో ఉంటే పార్టీ ఎప్పటికీ బలోపేతం కాదని నేతలు అధి ష్టానానికి ఫిర్యాదు చేశారట. సింహపురి జన సైనికుల వివాదంపై పవన్ కల్యాణ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటారో చూడాలి.

# ఇక రాఘవరెడ్డే...

**ఒంగోలు, అక్టోబరు 17 పెన్ పవర్:**
ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో మాగుంట కుటుంబానికి మంచి పట్టుంది. మాగుంట కుటుంబం నుంచి వరసగా పార్లమెంటు సభ్యులుగా ఎన్నికవుతూ వస్తున్నారు. 2019 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయినప్పటికీ 2024 ఎన్నికల్లో తిరిగి పోటీ చేసి గెలుపొందారు. అయితే మాగుంట శ్రీనివాసులు రెడ్డి చేసిన ప్రకటనతో ఆయన వారసుడిని ఒంగోలు ప్రజలు ఎంతమాత్రం ఆదరిస్తారన్నది ఇప్పుడు ప్రశ్న. వచ్చే ఎన్నికల్లో ఒంగోలు పార్లమెంటు నియజకవర్గం నుంచి తన కుమారుడు మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. తాను రాజకీయంగా విశ్రాంతి తీసుకోవాలని నిర్ణయించుకున్నానని, అందుకే రాఘవరెడ్డిని ఎన్నికల బరిలో నిలపాలని నిర్ణయించుకున్నట్లు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తెలిపారు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం చరిత్ర చూస్తే టీడీపీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. మొత్తం ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గానికి పద్దెనిమిదిసార్లు ఎన్నికలు జరిగితే ఇక్కడ తెలుగుదేశం పార్టీ గెలిచింది మూడు సార్లు మాత్రమే. 1984లో టీడీపీ పార్టీ స్థాపించిన కొత్తలో బెజవాడ పాపిరెడ్డి ఇక్కడి నుంచి గెలుపొందారు. తర్వాత 1999 ఎన్నికల్లో టీడీపీ నుంచి కరణం బలరాం కృష్ణమూర్తి గెలిచారు. మూడో సారి 2024 ఎన్నికల్లో మాగుంట శ్రీనివాసులు రెడ్డి గెలుపొందారు. అంటే టీడీపీ కంటే ఇక్కడ కాంగ్రెస్, వైసీపీలే ఎక్కువ సార్లు విజయం సాధించాయి. దీనికి కారణం కూడా లేకపోలేదు. ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఓట్లు ఎక్కువగా ఉండటంతో టీడీపీకి అవకాశం తక్కువ సార్లు దక్కింది. .. ఇక మాగుంట సుబ్బరామిరెడ్డి 1991లో కాంగ్రెస్ నుంచి పోటీ చేసి ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలుపొందారు. ఆయన హత్య జరిగిన తర్వాత మాగుంట సతీమణి పార్వతమ్మ 1996లో ఎంపీగా ఎన్నికయ్యారు. ఇక 1998, 2004, 2009లో వరసగా మాగుంట శ్రీనివాసులురెడ్డి కాంగ్రెస్ పార్టీ ఎంపీగా ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గం నుంచి గెలిచారు. 2014లో టీడీపీ నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. తిరిగి 2024 లో టీడీపీ నుంచి పోటీ చేసి గెలిచారు. అయితే వచ్చే ఎన్నికలలో మాగుంట రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించడంతో ఇప్పుడు వైసీపీ నుంచి తిరిగి వైవీ సుబ్బారెడ్డి పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరి వైవీని తట్టుకుని యువకుడు మాగుంట రాఘవరెడ్డి ఏమాత్రం నెగ్గుకొస్తారన్నది చూడాలి.

**పుట్టిన రోజు రిటైర్మెంట్**

ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి వచ్చే ఎన్నికల నుంచి ఇక తాను పోటీ చేయనని ప్రకటించారు. ఒంగోలులో జరిగిన పుట్టిన రోజు వేడుకల్లో ఆయనీ ప్రకటన చేశారు. వచ్చే ఎన్నికల నుంచి తన కుమారుడు రాఘవరెడ్డి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ ఎన్నికల్లోనే రాఘవరెడ్డి పోటీ చేయాల్సి ఉన్నా.. చంద్రబాబు ఆదేశాలతో తానే పోటీ చేశానని మాగుంట చెబుతున్నారు.మాగుంటకు ఇటీవల ఆరోగ్యం సరిగ్గా ఉండటం లేదు.గుండె ఆపరేషన్ కూడా చేయించుకున్నారు. అయితే ఆయన గత ఎన్నికల్లోనే పోటీ నుంచి వైదొలగాలనుకున్నారు. ఆయన కుమారుడ్ని లైన్ లోకి తీసుకు వచ్చారు. కానీ మాగుంట రాఘవరెడ్డి ఢిల్లీ లిక్కర్ స్కాంలో జైలుకు పోవడంతో సీన్ రివర్స్ అయింది. అప్రూవర్ గా మారి ఎలాగోలా బెయిల్ తెచ్చుకున్నారు కానీ.. ఎన్నికల సమయంలో ఆ వివాదం ఇంకా లైవ్ లోనే ఉంది. పైగా వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చారు. అందుకే మాగుంటతోనే పోటీ చేయించారు.మాగుంట సుబ్బరామిరెడ్డి ఒకప్పుడు ప్రకాశం, నెల్లూరు రాజకీయాల్లో కీలకంగా ఉండేవారు. నక్సలైట్లు ఆయనను హత్య చేయడంతో మాగుంట శ్రీనివాసులరెడ్డి రాజకీయాల్లోకి రావాల్సి వచ్చింది. వివాద రహితుడిగా పేరున్న ఆయన వైసీపీలో ఎంపీగా ఉన్న సమయంలో అనేక అవమానాలు ఎదుర్కొన్నారు.

## ఇద్దరు స్టార్ ప్లేయర్లను వదులుకుంటున్న ఢిల్లీ.. రూ.25 కోట్లతో ఆసీస్ స్టార్ ఆటగాళ్లపై కన్ను!





**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2025లో ఢిల్లీ క్యాపిటల్స్ జట్టు ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. టోర్నీ ప్రారంభంలో ఆడిన నాలుగు మ్యాచ్ ల్లో గెలిచి దూసుకెళ్లిన ఆ జట్టు ఆ తర్వాత వరుసగా ఓడిపోయి ప్లే ఆఫ్స్ కు చేరుకోవడంలో విఫలమైంది. రానున్న సీజన్ లో అక్షర్ పటేల్ ను కెప్టెన్సీ నుంచితప్పించాలని చూస్తున్న క్యాపిటల్స్ జట్టులో భారీ మార్పులు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2026 ఐపీఎల్ మినీ వేలానికి ముందు జట్టును మరింత పటిష్టం చేసుకోవాలని భావిస్తోంది. ఇందులో భాగంగా ఇద్దరు స్టార్ ప్లేయర్లను రిలీజ్ చేసే ఆలోచనలో కనిపిస్తోంది. ఢిల్లీ క్యాపిటల్స్ రిలీజ్ చేసే ఆటగాళ్లు.. టార్గెట్ చేసే ఆటగాళ్లు ఎవరో ఇప్పుడు చూద్దాం..

2026 ఐపీఎల్ మినీ వేలంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది. డిసెంబర్ 13 నుంచి 15 వరకు ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ జరగనున్నట్టు సమాచారం. ఇంకా ఆధికారిక డేట్ కన్ఫర్మ్ కాలేదు. ఇప్పటి నుంచే ఫ్రాంఛైజీలు తమ ప్లేయర్ల రిటెన్షన్, రిలీజ్ జాబితాలపై ఫోకస్ పెట్టాయి. 10 ఫ్రాంచైజీలు ఆటగాళ్ల రిటైన్ పై ఒక ఒక అంచనాకు వచ్చాయి. ఢిల్లీ క్యాపిటల్స్ రిలీజ్ చేసే ఆటగాళ్లలో టీమిండియా స్టార్ ఆటగాడు కేఎల్ రాహుల్ ఉండడం ఆశ్చర్యానికి గురి చేస్తోంది. రాహుల్ తో పాటు ఆసీస్ స్టార్ ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ను సైతం ఢిల్లీ రిలీజ్ చేయాలని భావిస్తోందట. ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో రాహుల్ ను రూ. 14 కోట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. ఈ టోర్నీలో రాహుల్ స్థాయికి తగ్గట్టు రాణించలేదని ఢిల్లీ యాజమాన్యం అసంతృప్తిగా ఉన్నట్టు సమాచారం. ముఖ్యంగా ప్లే ఆఫ్స్ కు ముందు జరిగిన కీలక మ్యాచ్ ల్లో రాహుల్ విఫలం కావడం ఢిల్లీ బాగా హర్ట్ అయినట్టు తెలుస్తోంది. దీనికి తోడు కేఎల్ స్ట్రైక్ రేట్ పై నిరాశగా ఉందట. రాహుల్ తో పాటు ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ మిచెల్ స్టార్క్ ను ఢిల్లీ రిలీజ్ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. 2025 మెగా ఆక్షన్ లో స్టార్క్ ను ఢిల్లీ రూ. 14 కోట్లతో ఢిల్లీ క్యాపిటల్స్ కొనుగోలు చేసింది. అయితే స్టార్క్ మాత్రం ఒకటి రెండు మ్యాచ్ ల్లో మినహాయిస్తే పెద్దగా ప్రభావం చూపించలేకపోయాడు.

**గ్రీన్, మిచెల్ ఓవెన్ పై కన్ను:**

ఆస్ట్రేలియా స్టార్ ఆల్ రౌండర్ కామెరాన్ గ్రీన్ ఐపీఎల్ 2026 మినీ వేలంలో దిల్ క్యాపిటల్స్ దక్కించుకోవాలని భావిస్తోందట. గ్రీన్ బ్యాటింగ్ తో పాటు బౌలింగ్ చేయగలడు. ఇలాంటి ఫాస్ట్ బౌలింగ్ ఆల్ రౌండర్ జట్టులో ఉంటే ఏ జట్టు అయినా పటిష్టంగా మారుతుంది. ఈ ఆజానుభావుడుపై చాలా ఐపీఎల్ జట్లు కన్నేసినట్టు సమాచారం. గాయంతో 2025 ఐపీఎల్ కు దూరమైనా గ్రీన్ మళ్ళీ క్రికెట్ లోకి అడుగుపెట్టాడు. తన రీ ఎంట్రీలోనే ఈ ఆసీస్ ఆల్ రౌండర్ టాప్ ఫామ్ తో చెలరేగుతున్నాడు. వెస్టిండీస్ పై ఇటీవలే ముగిసిన ఐదు మ్యాచ్ల సిరీస్లో బ్యాటింగ్ లో గ్రీన్ దంచికొట్టాడు. వరుసగా 51, 56లి, 11, 55లి, 32 స్కోర్లు చేసి సత్తా చాటాడు. అంతేకాదు ఆదివారం (ఆగస్టు 10) సౌతాఫ్రికాతో జరిగిన తొలి టీ20లో 13 బంతుల్లోనే 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 35 పరుగులు చేశాడు.

**ఎవరీ మిచెల్ ఓవెన్..?**

మిచెల్ ఓవెన్ 2024-25లో బిగ్ బాష్ లీగ్ (బీబీఎల్)లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. హెూబర్ట్ హరికేన్స్ తరపున 200 కంటే ఎక్కువ స్ట్రైక్ రేట్తో 452 పరుగులు చేశాడు. బిగ్ బాష్ లీగ్ ఫైనల్లో ఓవెన్ కేవలం 42 బంతుల్లో 108 పరుగులు చేసి విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. అతని ఇన్నింగ్స్ లో 11 సిక్సర్లు, 6 ఫోర్లు ఉన్నాయి. బిగ్ బాష్ చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ నమోదు చేసి సంచలనం సృష్టించాడు. ఈ మెగా ఫైనల్లో 39 బంతుల్లో సెంచరీ చేసి పాకిస్థాన్ సూపర్ లీగ్ లో.. ఆ తర్వాత ఇండియన్ ప్రీమియర్ లీగ్ కు ఎంపికయ్యాడు.

## ఇండియా, ఆస్ట్రేలియా మెగా సిరీస్.. స్క్వాడ్, టైమింగ్, షెడ్యూల్ లైవ్ స్ట్రీమింగ్ వివరాలు ఇవే!



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆస్ట్రేలియా, ఇండియా జట్ల మధ్య అక్టోబర్ 19 నుంచి జరగబోయే వన్డే సిరీస్ కు భారీ హైప్ నెలకొంది. ఈ రెండు ప్రపంచంలోనే అగ్ర జట్లు కావడంతో ఈ సిరీస్ క్రేజ్ నెక్స్ట్ లెవల్లో ఉంది. ఆడేది మూడు వన్డే మ్యాచ్ లే అయినప్పటికీ టీ20 సిరీస్ కంటే వన్డే సిరీస్ కు ఎక్కువగా క్రేజ్ ఉండడం విశేషం. టీమిండియా స్టార్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ ఏడు నెలల తర్వాత అంతర్జాతీయ క్రికెట్ లోకి బరిలోకి దిగడమే ఇందుకు ప్రధాన కారణం. ఇప్పటికే ఆస్ట్రేలియా చేరుకున్న భారత జట్టు ప్రాక్టీస్ మొదలుపెట్టింది. నయా కెప్టెన్ గిల్ టీమిండియాను నడిపించనున్నాడు. 2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. ఈ హై వోల్టేజ్ సిరీస్ కు రెండు జట్ల స్క్వాడ్, టైమింగ్, షెడ్యూల్ లైవ్ స్ట్రీమింగ్ వివరాలు ఇప్పుడు చూద్దాం..

ఇండియా, ఆస్ట్రేలియా వన్డే సిరీస్: తేదీలు, వేదికలు
తొలి వన్డే : అక్టోబర్ 19, పెర్త్ స్టేడియం, పెర్త్
రెండవ వన్డే: అక్టోబర్ 23, అడిలైడ్ ఓవల్, అడిలైడ్
మూడవ వన్డే: అక్టోబర్ 25, సిడ్నీ క్రికెట్ గ్రౌండ్, సిడ్నీ
టైమింగ్, లైవ్ స్ట్రీమింగ్, టెలికాస్టింగ్ వివరాలు:
మూడు వన్డేలు భారత కాలమానం ప్రకారం ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి. టాస్ ఉదయం 8:30 గంటలకు వేస్తారు.
లైవ్ టెలికాస్ట్: స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్ మూడు వన్డేలను ప్రత్యక్ష ప్రసారం చేస్తుంది
లైవ్ స్ట్రీమింగ్: జియో సినిమా యాప్, వెబ్సైట్ లో ప్రత్యక్ష ప్రసారం అందుబాటులో ఉంటుంది.
వన్డే సిరీస్ కు ఇండియా స్క్వాడ్:
శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కెఎల్ రాహుల్ (వికెట్ కీపర్), ధ్రువ్ జురెల్, యశస్వి జైస్వాల్, నితీష్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ కృష్ణ సింగ్
ఇండియాతో వన్డే సిరీస్ కు ఆస్ట్రేలియా జట్టు:
మిచెల్ మార్ష్ (కెప్టెన్), జేవియర్ బార్ట్లెట్, కూపర్ కొన్నోలీ, బెన్ ద్వార్షుయిస్, నాథన్ ఎల్లిస్, జోష్ హాజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, మాథ్యూ కుహ్నెమాన్, మార్నస్ లాబుస్చాగ్నే, మిచెల్ ఓవెన్, జోష్ ఫిలిప్, మాథ్యూ రెన్షా, మాథ్యూ షార్ట్, మిచెల్ స్టార్క్
రెండు, మూడు వన్డేలకు: ఆడమ్ జంపా , అలెక్స్ కారీ , జోష్ ఇంగ్లిస్

## 20 ఏళ్ళ ముందే మేము బజ్ బాల్ పరిచయం చేశాం.. యాషెస్‌కు ముందు హీట్ పెంచేసిన గిల్‌క్రిస్ట్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా జట్ల మధ్య జరగబోయే ప్రతిష్టాత్మకమైన యాషెస్ కు నెల రోజుల సమయం మాత్రమే మిగిలి ఉంది. ప్రస్తుతం ఆస్ట్రేలియా ఇండియాతో పరిమిత ఓవర్ల క్రికెట్ ఆడడానికి సిద్ధంగా ఉంది. మరోవైపు న్యూజిలాండ్ తో ఇంగ్లాండ్ జట్టు టీ20 సిరీస్ ఆడనుంది. ఈ రెండు సిరీస్ ల తర్వాత ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్ జట్లు యాషెస్ లో తలపడతాయి. నవంబర్ 21 నుంచి జరగబోయే ఈ సమరానికి ఆస్ట్రేలియా వేదిక కానుంది. ఈ మెగా సిరీస్ కు ముందు ఆస్ట్రేలియా దిగ్గజ క్రికెటర్ ఆడమ్ గిల్‌క్రిస్ట్ ఇంగ్లాండ్ పై అదిరిపోయే కౌంటర్ విసిరి సిరీస్ కు ముందు హీట్ పెంచేశాడు. ఇంగ్లాండ్ ఓపెనర్ జాక్ క్రాలీ ఇటీవలే ఆస్ట్రేలియాపై ఘాటు వ్యాఖ్యలు చేశాడు. బజ్ బాల్ ఆట తీరు ముందు ఆస్ట్రేలియా తట్టుకోలేదు అనేట్టుగా కామెంట్స్ చేశాడు. క్రాలీ కామెంట్స్ కు గిల్‌క్రిస్ట్ అదిరిపోయే రిప్లై ఇచ్చాడు. గిల్‌క్రిస్ట్ మాట్లాడుతూ ఇలా అన్నాడు.. " మేము 20 సంవత్సరాల ముందే బజ్ బాల్ ఆట ఆడేవాళ్ళం. 2000 సంవత్సరం ప్రారంభంలో ఆస్ట్రేలియా దూకుడైన ఆట తీరు ఆడింది. రికీ పాంటింగ్, మాథ్యూ హేడెన్ వంటి ఆటగాళ్ళు టెస్ట్ క్రికెట్‌లో ఎటాకింగ్ ఆడుతూ ప్రత్యర్థిపై ఆధిపత్యం చెలాయించేవారు. బజ్ బాల్ ఆటకు ఆకర్షణీయంగా మారుతుంది. రానున్న యాషెస్ లో ఇది కొనసాగాలని భావిస్తున్నాను". అని కాయో స్పోర్ట్స్‌లో గిల్‌క్రిస్ట్ అన్నాడు. క్రికెట్ లో ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ కంటే ఇంగ్లండ్, ఆస్ట్రేలియా యాషెస్ కు ఎక్కువ క్రేజ్ ఉందని భావిస్తారు. 1882లో తొలిసారి యాషెస్ సిరీస్ జరిగింది. ప్రతి రెండేళ్లకోసారి ఈ ప్రతిష్టాత్మక సిరీస్ వచ్చినప్పుడల్లా క్రికెట్ ప్రపంచంలో చర్చ జరుగుతూనే ఉంటుంది. నవంబర్ 21 నుంచి ప్రతిష్టాత్మక యాషెస్ సిరీస్ స్టార్ట్ అవుతుంది. సొంతగడ్డపై జరగబోయే ఈ టెస్ట్ సిరీస్ ను ఎలాగైనా గెలవాలనే పట్టుదలతో ఆస్ట్రేలియా ఉంది. మరోవైపు 2015 నుంచి యాషెస్ గెలవని ఇంగ్లాండ్ ఎలాగైనా ఆసీస్ కు షాక్ ఇవ్వాలని చూస్తోంది. చివరిసారిగా ఇంగ్లాండ్ లో జరిగిన యాషెస్ 2-2 తో సమమైంది. తొలి రెండు టెస్టులు ఆస్ట్రేలియా గెలిస్తే చివరి మూడు టెస్టుల్లో ఇంగ్లాండ్ రెండు టెస్టులు గెలిచింది. ఒక మ్యాచ్ డ్రా గా ముగిసింది. అంతకముందు 2021-22 యాషెస్ లో ఆస్ట్రేలియా 4-0తో గెలిచింది. ఆస్ట్రేలియా చివరి 15 స్వదేశీ టెస్టుల్లో రెండింటిలో మాత్రమే ఓడిపోయింది. ఓవరాల్ గా ఇప్పటి వరకూ చరిత్రలో మొత్తం 330 యాషెస్ టెస్ట్ మ్యాచ్‌లు జరిగాయి. ఇందులో ఆస్ట్రేలియా 136 టెస్టులు, ఇంగ్లండ్ 108 టెస్టులు గెలవగా.. 91 మ్యాచ్‌లు డ్రాగా ముగిశాయి. ఇటీవలే ఇండియాతో ఇంగ్లాండ్ 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ ను 2-2 తో సమం చేసుకుంది. మరోవైపు ఆస్ట్రేలియా వెస్టిండీస్ పై 3-0 తేడాతో గెలిచింది.

## నా విషయంలో అనుకున్నదాని కంటే ఎక్కువే జరిగింది







ఎవరి జీవితం ఎప్పుడు ఎలాంటి టర్న్ తీసుకుంటుందో చెప్పలేం. లైఫ్ లో ఏదీ ప్లాన్ చేసి రాదు అని అంటోంది మలయాళ బ్యూటీ అనుపమ పరమేశ్వరన్. జీవితం ఊహించని మలుపులు తీసుకుంటుందని, అది మనల్ని ఎవరూ ఊహించని ప్రదేశాలకు తీసుకెళుతుందని చెప్పింది. తన కెరీర్ విషయంలో తన ఇమాజినేషన్ కు మించి జరిగిందని ఆమె కొత్త సినిమా బైసన్ ప్రమోషన్స్ లో భాగంగా ఓ సందర్భంలో తెలిపింది.అవును, కరక్టే ఆమె విషయంలో అదే జరిగింది. ఒక్కటైనా మంచి సినిమాలో నటించాలని కెరీర్ ప్రారంభించిన ఆమెకు, గడిచిన 10ఏళ్లలో అనేక మంచి క్యారెక్టర్లు పడ్డాయి. ఈ ఒక్క ఏడాదిలోనే అనుపమ కీలక పాత్ర పోషించిన డ్రాగన్, జానకీ వర్సస్ స్టేట్ ఆఫ్ కేరళ, పరదా, కిష్కిందపురి సినిమాలు థియేటర్లలో రిలీజ్ అయ్యాయి. ఈ నాలుగు సినిమాలు నాలుగు విభిన్న కథలు. నాలుగింట్లో అనుపమ నాలుగు వైవిధ్యమైన రోల్స్ చేసింది.ఇక ఈ ఏడాది ఆమె ఐదో సినిమా కూడా రానుంది. ఆమె హీరోయిన్ గా- చియన్ విక్రమ్ కుమారుడు ధ్రువ్ హీరోగా నటించిన బైసన్ రేపు థియేటర్లలోకి రానుంది. ఈ క్రమంలో సినిమా గురించి పలు విషయాలు అనుపమ షేర్ చేసుకుంది. ఈ నేపథ్యంలోనే విధి గురించి అనుపమ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేసింది. ఈ సినిమా డైరెక్టర్ మారి సెల్వరాజ్ తో గతంలో పెరియేరుమ్ పేరుమాల్ అనే తమిళ సినిమా మిస్ చేసుకుంది. దీంతో అనుపమ కొన్నేళ్లుగా నిరాశ చెందింది.ఆయనతో పని చేసే అవకాశం మళ్లీ ఎప్పుడు వస్తుందా అని ఎదురుచూసిందట. అలా కొన్నేళ్లకు మళ్లీ అదే డైరెక్టర్ తో బైసన్ లో నటించే ఛాన్స్ దక్కించుకుంది. ఈ విషయం గురించి మాట్లాడుతూ.. నేను ప్రేమమ్ చేసినప్పుడు, నాకు సినిమా గురించి ఏమీ తెలియదు. ప్రతిదీ కొత్తగా, ఏదో మాయాజాలంగా అనిపించింది. ఇప్పుడు పదేళ్ల తర్వాత, బైసన్ ఫొటో షూట్ సమయంలో నేను మళ్లీ అలాగే ఫీల్ అయ్యాను. అని అనుపమ చెప్పింది. అని తన పదేళ్ల కెరీర్ ను సింపుల్ గా వివరించింది.కాగా, ఇప్పుడు ఆమె కొత్త సినిమా బైసన్ విడుదలకు రెడీ అయ్యింది. రేపే థియేటర్లలోకి వస్తున్నా.. అనుమలో ఎలాంటి ఆందోళన, భయం కనిపించడం లేదు. ఆమె ప్రశాంతంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అతిగా ఆలోచించడం లేదు. ఫలితం ఏదైనా స్వీకరించడానికి రెడీ అన్నట్లు కనిపించింది. ఆ క్రంలోనే విధి తనను ఊహకు మించి ఉన్నత శిఖరాల్లోకి తీసుకెళ్లిందని చెప్పింది.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com